ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

శుక్రవారం 16 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 120 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

ఇస్లాంలోకి మారితే

బీసీ రిజర్వేషన్ వర్తించదు

సుప్రీంకోర్టు కీలక తీర్పు



2



2

కేంద్ర ఖజానాకు

భారీ ఆదాయం

రూ.13.38 లక్షల కోట్ల పన్నుల వసూళ్లు

ఎమ్మెల్సీ బరిలో.. కమలం లెక్కలో!

మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ స్థానంపై బీజేపీ కసరత్తు

- పరిశీలనలో బీజేపీ చీఫ్ రామచంద్రరావు పేరు
- రేవంత్ సహకారంతోనే బరిలోకి దిగుతున్నారా?
- కాంగ్రెస్ అభ్యర్థులు డమ్మీ పీసులంటూ వైరల్ వ్యాఖ్యలు
- రామచంద్రరావు పోటీ వెనుక అసలు వ్యూహమేంటి?

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం చుట్టూ రాజకీయ ఆసక్తి పెరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పేరు కూడా పార్టీ పరిశీలనలో ఉండటంతో చర్చ మొదలైంది. మరోవైపు కాంగ్రెస్ ప్రకటించిన ఇద్దరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కేవలం డమ్మీ పీసు లేనంటూ ఓ నూతన పార్టీ నాయకుడు చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో రామచంద్రరావు పోటీ, కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక, అధికార-ప్రతిపక్ష పార్టీల వ్యూహాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

హైదరాబాద్ బ్యూరో - సింగిడి



చీఫ్ బరిలోకి దిగితారా..

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థుల ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పేరు కూడా ప్రాథమిక జాబితాలో ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే ఆయన అభ్యర్థిత్వంపై తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది. పార్టీ రాష్ట్ర చీఫ్ స్థాయి నేత ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. దాని వెనుక పార్టీ నాయకత్వం ఎలాంటి రాజకీయ లెక్కలు వేస్తోంది? సాధారణ అభ్యర్థిని కాకుండా కీలక నేతను రంగంలోకి దించాలనే ఆలోచనకు కారణమేంటి? అన్న చర్చ మొదలైంది.

రేవంత్ సహకారం ఉందా?

రామచంద్రరావు పోటీకి దిగితే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఎలా ఉండబోతోందన్న అంశం కూడా చర్చకు వస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతోనే ఆయన బరిలో నిలవబోతున్నారా? లేక ఈ ప్రచారానికి రాజకీయ వ్యాఖ్యలే కారణమా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఇద్దరి మధ్య ఏదైనా అవగాహన ఉందనే విషయానికి సంబంధించి స్పష్టమైన సమాచారం లేకపోవడంతో.. ఈ అంశం ప్రస్తుతానికి రాజకీయ చర్చకే పరిమితమవుతోంది.

డమ్మీ పీసులంటూ వ్యాఖ్యలు

ఇటీవల ఓ నూతన పార్టీ నాయకుడు చేసిన వ్యాఖ్యలు ఈ ఎమ్మెల్సీ పోరుకు మరో కోణాన్ని జోడించాయి. కాంగ్రెస్ ప్రకటించిన ఇద్దరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు డమ్మీ పీసులేనని ఆయన వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యాఖ్యలు అభ్యర్థుల ఎంపికపై చర్చకు దారితీశాయి. అయితే కాంగ్రెస్ అభ్యర్థులు నిజంగానే బలహీనమైన ఎంపికలా? లేక ప్రత్యర్థుల రాజకీయ విమర్శల్లో భాగంగానే ఈ వ్యాఖ్యలు వచ్చాయా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

కమలం వ్యూహం ఏంటి?

రామచంద్రరావు పేరు పరిశీలనలో ఉండటం, కాంగ్రెస్ అభ్యర్థులపై విమర్శలు రావడం.. ఈ రెండు పరిణామాలను కలిపి చూస్తూ రాజకీయ వర్గాల్లో భిన్నమైన విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థులను డమ్మీ పీసులుగా అభివర్ణించిన వ్యాఖ్యల వెనుక ఏదైనా రాజకీయ ఉద్దేశం ఉందా? బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పేరును ముందుకు తీసుకురావడం వెనుక పార్టీ వ్యూహం ఏమిటి? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికపై తుది ప్రకటన వెలువడితేనే ఈ అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

గ్రాడ్యుయేట్ల తీర్పు ఎటు..

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు కేవలం పార్టీల మధ్య పోటీ మాత్రమే కాదు.. అభ్యర్థుల నేపథ్యం, వారి రాజకీయ ప్రాధాన్యం, గ్రాడ్యుయేట్ల సమస్యలపై వారు తీసుకునే వైఖరికి కూడా పరీక్షగా నిలవనున్నాయి. రామచంద్రరావు అభ్యర్థిత్వంపై బీజేపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? కాంగ్రెస్ తన అభ్యర్థులపై వస్తున్న విమర్శలకు ఎలా స్పందిస్తుంది? అన్న అంశాలు ఇప్పుడు ఆసక్తి రేపుతున్నాయి. పార్టీల వ్యూహాలు, నేతల వ్యాఖ్యలు ఒకవైపు సాగుతుంటే.. చివరకు గ్రాడ్యుయేట్ల ముందుకు ఎవరు వస్తారు, వారి సమస్యలకు ఎవరు ప్రాధాన్యం ఇస్తారన్నదే ఈ పోరులో కీలక చర్చగా మారనుంది.



తాగు, సాగునీటితో పాటు

విద్యుత్ కొరత తప్పదు

యాసంగిలో వరి సాగు చేయవద్దని రైతులకు ముఖ్యమంత్రి సూచన

కాళేశ్వరం అవినీతితో లక్ష కోట్ల నష్టం జరిగిందని ఆరోపణ

ఎల్‌నినో పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై సీఎం రేవంత్ రెడ్డి చర్చ



"సాగు చేయని రైతులకు ఆ నష్టాన్ని కేంద్రం పూడ్చాలి. తాగునీరు, విద్యుత్ సమస్య అధిగమించేందుకు అందరూ సహకరించాలి. నీరు లేక పశువులు, మూగజీవాలకు నష్టపోయే పరిస్థితి రావొద్దు. రాష్ట్రానికి కేంద్రం తోడ్పాటు ఇస్తేనే ఈ విపత్తును అధిగమించ గలం. సమస్యను పరిష్కరించేందుకు కేబినెట్ సబ్‌కమిటీ వేస్తున్నాం. సమస్యలు, సమాచారం ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు టోల్‌ఫ్రీ నంబర్ ఇస్తున్నాం. నోడల్ అధికారిగా రామ కృష్ణారావును నియమిస్తున్నాం. దసరా తర్వాత భట్టి విక్రమార్క నేతృత్వంలో అఖిలపక్ష భేటీ నిర్వహిస్తాం. కరవు పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మీడియాను కోరుతున్నా. ప్రజల్లో అవ గాహన కల్పించేందుకు కళాకారులు, క్రీడాకారులు ముందుకు రావాలి"

- రేవంత్ రెడ్డి, సీఎం

ఎల్‌నినో విపత్తు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలను వణికిస్తోందన్న సీఎం రేవంత్ రెడ్డి శాస్త్రవేత్తలు ఊహించినట్లుగానే పరిస్థితులు చేయిదాటి పోయేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నీరు, విద్యుత్ కొరతను తీవ్రంగా ఎదుర్కోబోతున్నామని హెచ్చరించారు. అక్టోబర్‌లో ఈ స్థాయి విద్యుత్ వినియోగం చరిత్రలో ఎప్పుడూ లేదని, మార్కెట్‌లో విద్యుత్ ఏ ధరకు దొరికినా కొనేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

-హైదరాబాద్, అక్టోబర్ 15 (సింగిడి)

2

కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం

రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్!

బొగ్గు నిల్వలు, సమీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ

ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ

2

రూ.3 వేల కోట్ల

విదేశీ బొగ్గు స్కామ్ ఆపండి



రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

భోత్రా లాజిస్టిక్స్‌తో ప్రభుత్వం, సింగరేణి చేసుకున్న రహస్య అగ్రిమెంట్లు బయటపెట్టాలి

మొత్తం కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలి: కేటీఆర్ డిమాండ్

2

రాష్ట్రంలో కావాలనే బొగ్గు, కరెంటు సంక్షోభాన్ని సృష్టించి.. విదేశీ బొగ్గు దిగుమతి ముసుగులో రూ.3 వేల కోట్ల భారీ స్కామ్‌కు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. భోత్రా లాజిస్టిక్స్ అనే అనుమానాస్పద కంపెనీతో ముఖ్యమంత్రి ముందే చీకటి ఒప్పందం కుదుర్చుకుందన్నారు

-హైదరాబాద్, అక్టోబర్ 15 (సింగిడి)



వరంగల్ హాస్పిటల్‌లో దసరా నుంచి

సాఫ్ట్ లాంచ్ ఓపీ సేవలు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

2

వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో దసరా నుంచే సాఫ్ట్ లాంచ్ ఓపీ సేవలు ప్రారంభించబోతున్నందుకు సంతోషంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. మళ్లీ ఈనెల 17న పనులను పరిశీలిస్తామని పేర్కొన్నారు. గురువారం మంత్రి సీతక్కతో కలిసి ఆస్పత్రిని కలియతిరిగి పరిశీలించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పొంగులేటి మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్మించి తలపెట్టి అసంపూర్తిగా వదిలేసిన ఈ ఆసుపత్రిని ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించడం జరిగింది. నిరంతర పర్యవేక్షణ వలన పనులు కూడా తుదిదశకు చేరుకున్నాయి.

వరంగల్, అక్టోబర్ 15 (సింగిడి)

'సర్' వివాదం..

స్పెషల్ సమ్మరీ రివిజన్...

తెలుగు రాష్ట్రాలకు త్వరలో ప్రకటన

ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై తీవ్ర వివాదం

17 రాష్ట్రాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు ఈసీ ఆదేశం

2027 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయించిన ఎన్నికల సంఘం

ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు తర్వాత షెడ్యూల్ ప్రకటన

2



24 లక్షల ఎకరాల

అటవీ భూమి ఏమైంది?

ప్రభుత్వానికి బీజేపీ నేత సూటి ప్రశ్న

తెలంగాణలో 24 లక్షల ఎకరాల అటవీ భూమి మాయమైందని బీజేపీ ఆరోపణ

అసైన్డ్ భూముల అమ్మకానికి ప్రభుత్వం సిద్ధమవుతోందని మహేశ్వర్ రెడ్డి ఆరోపణ

2



సింగరేణిని ప్రైవేటీకరించబోం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టీకరణ

ప్రైవేటీకరణపై విపక్షాల ఆరోపణల్లో నిజం లేదని వెల్లడి

గత బీఆర్ఎస్ పాలనపై మంత్రి తీవ్ర విమర్శలు

సింగరేణికి భారీగా బకాయిలు పెట్టారని ఆరోపణ

ఆధారాలు లేని విమర్శలను పట్టించుకోవద్దని కార్మికులకు సూచన

సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు గానీ, ప్రజలు గానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

-హైదరాబాద్, అక్టోబర్ 15 (సింగిడి)



2

నారాయణపేటలో దారుణం

పెట్రోల్ పోసి భర్తను సజీవ దహనం చేసిన భార్య

వివాహేతర సంబంధం నేపథ్యంలో భర్తను హత్య చేసిన భార్య

నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో జరిగిన దారుణ ఘటన

2

ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడలోని పున్నమి ఘాట్‌లో వైభవంగా 'జాతీయ సరస్ మేళా' ప్రారంభం

పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్త రావాలి

విజయవాడలోని పున్నమి ఘాట్‌లో 'జాతీయ సరస్ మేళా' వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఈ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా గ్రామీణ మహిళల నైపుణ్యానికి, వారి ఉత్పత్తులకు వేదికగా నిలిచే ఈ కార్యక్రమానికి కనకదుర్గమ్మ సన్నిధి, కృష్ణమ్మ తీరం వేదిక కావడం విశేషం.

విజయవాడ, అక్టోబరు 15 (సింగిడి)

2



మున్సిపల్ ఎన్నికలకు కూటమి సీట్ల పంపకం ఖరారు



2

మొత్తం 17 కార్పొరేషన్లలో 11 టీడీపీకి, 4 జనసేనకు, 2 బీజేపీకి కేటాయింపు

106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలోనూ టీడీపీకి సింహభాగం

విజయవాడ, కాకినాడ జనసేనకు.. రాజమండ్రి, అనంతపురం కార్పొరేషన్లు బీజేపీకి

తాగు, సాగునీటితో పాటు విద్యుత్ కొరత తప్పదు



యాసంగిలో వరి పంట వేయొద్దు

కేంద్రం నుంచి ఎలాంటి సహాయం పొందాలనే అంశంపై చర్చించామని, గతేడాది ఈ సమయానికి 400 టీఎంసీ లకు పైగా అందుబాటులో ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది అన్ని రిజర్వాయర్లలో కలిపి 209 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఎప్పుడు కరవు వచ్చినా ఈ దేశాన్ని ఆదుకున్నది రైతులు మాత్రమే అని కొనియాడారు. అందుబాటులో ఉన్న నీటినే పొదుపుగా వాడుకోవాలని, నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని యాసంగి పంటలు తగ్గించుకోవాలని, ఈ సీజన్‌లో పంటలు పండించటాన్ని వాయిదా వేసుకోవాలని, పెద్ద మనసు చేసుకుని యాసంగిలో వరి పంట వేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వచ్చే 8, 10 నెలలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

కేంద్రం సహాయం చేయాలి

ఎల్‌నినో కష్ట కాలంలో రాష్ట్రాలను కేంద్రం ఆదుకోవాలని, కేంద్ర– రాష్ట్ర ప్రాయోజిత పథకాల్లో కేంద్ర నిధుల వాటా పెంచాలని కోరారు. కేంద్రం నుంచి అధిక నిధులు పొందే కార్యాచరణ రూపొందించాలని ఆదేశించామని తెలిపారు. రాష్ట్రానికి అదనపు విద్యుత్‌ను ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. విద్యుత్‌పై ఇచ్చే సబ్సిడీలను పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కొవిడ్ సమయంలో ప్రధాని మోదీ చెప్పినవి చేశామని, కష్టకాలంలో రాజకీయాలు చేయకుండా ఏం చెప్పినా చేశామని అన్నారు. ఇప్పుడు విపక్షాలు కూడా రాజకీయం చేయకుండా ప్రభుత్వంతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి విపత్తును జయించడానికి అందరి సహకారం కావాలని, దుష్ప్రచారాలను నమ్మకుండా అందరూ సంయమనంతో ఉండాలని తెలిపారు.

రిజర్వాయర్లు అన్నీ ఖాళీ అయ్యాయి

రైతులను ఆదుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, కృష్ణా బేసిన్‌లో నీటి నిల్వలు 72 శాతం తక్కువ ఉన్నాయిని, గోదావరి బేసిన్‌లో నీటిని లల్వలు 40 శాతం తక్కువ ఉన్నాయని వెల్లడించారు. చలికాలం రాకముందే రిజర్వాయర్లు ఎండిపోతున్నాయని, రిజర్వాయర్ల నుంచి 24వేల గ్రామాలకు తాగునీరు అందించాల్సి ఉందని, నీటి కొరత వల్ల 12 లక్షల ఎకరాల పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని, హైదరాబాద్‌కు నీరు అందించే జలశయాల్లో కూడా నీరు లేదని వివరించారు.

మార్చిలో ఉండే ఎండలు అక్టోబర్‌లోనే

యాసంగిలో ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని రైతులకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎండల తీవ్రత వల్ల విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగిందని, సగటుపై అదనంగా 5వేల మెగావాట్ల విద్యుత్ వాడకం పెరిగిందని, మార్చిలో ఉండాల్సిన ఎండలు అక్టోబర్‌లోనే ఉన్నాయని తెలిపారు.
"కొండపోచమ్మ నుంచి పంచపాండవుల చెరువుకు కాలువ తవ్వారు. పంచపాండవుల కాలువ నుంచి నేరుగా మోటార్ల ద్వారా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీరు వెళ్తోంది. పంచపాండవుల కాలువ నుంచి నేరుగా మోటార్ల ద్వారా కేసీఆర్ నీరు తోడుకుంటున్నారు. రాష్ట్రంలో ఎవరికీ లేని ప్రత్యేక వెసులుబాటు కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే ఎందుకు?. ప్రత్యేక మోటార్ల ద్వారా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీరు ఎత్తిపోతలపై నిజనిర్ధరణకు మేం సిద్ధం. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో అక్రమాలు ఉన్నాయని మొదట్నుంచి ఇంజనీర్ రఘు చెప్పారు. యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో రూ.17,950 కోట్లతో ఒప్పందం చేశారు. యాదాద్రి థర్మల్ కేంద్రం అంచనాలు రూ.37,781 కోట్లకు పెరిగింది. యాదాద్రి థర్మల్ కేంద్రం అంచనాలు ఏకంగా 110 శాతం ఎందుకు పెరిగింది?. ఒక్కో మెగావాట్‌కు రూ.8 వేల కోట్లు అదనపు అంచనాలు పెరిగాయి" – రేవంత్ రెడ్డి, సీఎం

అఖిలపక్షాలతో నేడు సమావేశం

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఎల్‌నినోపై సీఎం సలహాదారు రామకృష్ణారావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎల్‌నినో పరిస్థితులపై నేడు అఖిలపక్షాలతో తెలంగాణ ప్రభుత్వం చర్చించనుంది.

వరంగల్ హాస్పిటల్‌లో దసరా నుంచి
సాఫ్ట్ లాంచ్ ఓపీ సేవలు



నిర్మాణ పనులు తుది దశకు చేరుకుని చిన్న చిన్న పనులు మినహా సేవలకు సిద్ధంగా ఉన్నఈ ఆసుపత్రిని ఈ అక్టోబర్ 20 తేది అంటే దసరా రోజున సాఫ్ట్ లాంచ్ ద్వారా ఓపి సేవలను ప్రారంభించబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తికావొచ్చాయి.

డిసెంబర్ నాటికి..

గత ప్రభుత్వం కేవలం కాగితాల మీదనే ఆర్డర్ ఇచ్చి వైద్యాన్ని పూర్తి నిర్లక్ష్యం చేసింది. ప్రజా ప్రభుత్వం వచ్చాక ఎలాంటి బేషజాలకు పోకుండా ప్రజలకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమాన్ని పూర్తి చేసుకుంటూ పోతుంది. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే సుమారు 5000 వరకు వచ్చే ఉండే అవకాశం ఉంది. వరంగల్ పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలకు రాబోయే రోజుల్లో ఈ ఎంజీఎం ఆసుపత్రి ద్వారా అత్యంత అధునాతనమైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుంది. డిసెంబర్ నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుంది. ప్రజల నమ్మకం మరింత బలపడే విధంగా అందుకు అనుగుణంగానే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ వైద్యానికి ప్రజా పెద్దపీట వేస్తుంది అని పొంగులేటి పేర్కొన్నారు. మంత్రి వెంట ఎంపీలు వేం. నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఎల్.నాగరాజు, KUDA చైర్ పర్సన్ గుండు సుధారాణితో పాటు వైద్య శాఖ ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులు, ఆర్ అండ్ బీ అధికారులు ఉన్నారు.

రూ.3 వేల కోట్ల
విదేశీ బొగ్గు స్కామ్ ఆపండి

కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి చేసుకున్న అన్ని రహస్య అగ్రిమెంట్లు బయటపెట్టాలన్నారు. ఏ ప్రాతిపదికన సదరు కంపెనీని ఎంపిక చేశారో రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. మొత్తం కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

ఇవీ లేఖ వివరాలు..

కావాలనే కృత్రిమ బొగ్గు కొరత, కరెంట్ సంక్షోభం సృష్టించి అదను చూసి కంపెనీని రేవంత్ రంగంలోకి దింపారు. విదేశీ బొగ్గు దిగుమతి పేరిట సింగరేణికి మరణశాసనం రాస్తున్నారు. కాంగ్రెస్–బీజేపీ కలిసి చేస్తున్న ఈ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు సరఫరా చేసేందుకు సింగరేణిలో G9 బొగ్గు లేదని అబద్దాలు చెప్పడం సరికాదు. సింగరేణి సంస్థకు రూ. 60 వేల కోట్ల బాకీ చెల్లించకుండా సంస్థను కుప్పకూల్చే కుతంత్రం చేస్తున్నారు.
దేశీయ సంస్థలను పక్కనపెట్టి కమీషన్ల కోసమే విదేశీ బొగ్గు కోసం వెంపర్లాడుతున్నారు. కమీషన్ల ముసుగులో ప్రతి టన్నుపై రూ.1,500 చొప్పున ఏకంగా రూ.3,000 కోట్ల దోపిడీకి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రంగం సిద్ధం చేశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకోవాల్సింది పోయి సహకరిస్తున్నారు. సింగరేణిని బలహీనపరిచి.. విదేశీ బొగ్గు దిగుమతికి జరుగుతున్న కుట్రలను చూస్తూ ఊరుకోబోం అని కేటీఆర్ లేఖలో హెచ్చరించారు.

24 లక్షల ఎకరాల
అటవీ భూమి ఏమైంది?

హైదరాబాద్, అక్టోబర్ 15 (సింగిడి)

తెలంగాణలో దాదాపు 24 లక్షల ఎకరాల అటవీ భూమి లెక్కల్లో వ్యత్యాసం కనిపిస్తోందని, ఆ భూమి ఏమైందో ప్రభుత్వం స్పష్టం చేయాలని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, ప్రముఖ నాయకులే ఈ భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూముల అక్రమాలకు సంబంధించిన గణాంకాలను ఆయన వివరించారు. అధికారిక రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 66,33,313 ఎకరాల అటవీ భూమి ఉండాల్సి ఉండగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేవలం 42.53 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ భారీ వ్యత్యాసంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం అసైన్డ్ భూముల విక్రయానికి సిద్ధమవుతోందని, ఇది పేద ప్రజలకు తీరని అన్యాయం చేయడమేనని ఆయన విమర్శించారు. గతంలోని ధరణి పోర్టల్ నుంచి నేటి భూభారతి వరకు కేవలం పేర్లు మాత్రమే మారాయని, అక్రమాలు మాత్రం యథాతథంగా కొనసాగుతున్నాయని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గతంలో న్యాయస్థానం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసిన సెక్షన్ 22ఏను, ప్రభుత్వం కొన్ని సవరణలతో నేటికీ కొనసాగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపించేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని ఆయన ప్రశ్నించారు. ఈ ఆరోపణలతో తెలంగాణలో భూ రికార్డులు, ప్రభుత్వ భూముల పరిరక్షణపై రాజకీయ చర్చ మరింత ఊపందుకుంది.

'సర్' వివాదం..
స్పెషల్ సమ్మరీ రివిజన్...

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (సింగిడి)

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్) ప్రక్రియపై చెలరేగుతున్న వివాదాల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. 'సర్' నిర్వహణలో తలెత్తిన లోపాలను సరిదిద్దే లక్ష్యంతో, 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాకు "స్పెషల్ సమ్మరీ రివిజన్" (ఎస్ఎస్ఆర్) చేపట్టాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది. కొత్తగా ఓటు హక్కు పొందే యువతతో పాటు, సాంకేతిక కారణాల వల్ల జాబితాలో పేర్లు నమోదు కాని వారిని చేర్చేందుకు ఈ ప్రక్రియ దోహదపడనుంది.
పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్, తమిళనాడు వంటి కీలక రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి. 2027 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. తాజా షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 12న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం 2027 జనవరి 4న తుది జాబితాను విడుదల చేస్తారు. కాగా, 2027 ఫిబ్రవరి నాటికి ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ప్రక్రియ ప్రాధాన్యత సంతరించుకుంది.

వివాదానికి దారితీసిన సర్

'సర్' ప్రక్రియలో భాగంగా భారీస్థాయిలో ఓటర్ల పేర్లను తొలగించడంపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా, ఫారం–6తో పాటు ఓటర్లు ఒక అదనపు డిక్లరేషన్ సమర్పించాలన్న నిబంధన వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. సుమారు 20 ఏళ్ల క్రితం జరిగిన 'సర్' వివరాలతో ప్రస్తుత దరఖాస్తుదారుల తల్లిదండ్రుల వివరాలను అనుసంధానం చేయాలని కోరడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నిబంధనలు అసంబద్ధంగా ఉన్నాయని, ఓటర్లను ఇబ్బందులకు గురిచేసేలా ఉన్నాయని ఆరోపిస్తున్నాయి. ఈ వివాదం నేపథ్యంలో 'ఇండియా' కూటమి పార్టీలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వంటి యువజన సంఘాలు ఢిల్లీలో నిరసనలు చేపట్టాయి. తక్షణమే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం 'సర్' ప్రక్రియ కొనసాగుతున్న లేదా ఇటీవలే పూర్తయిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో 'ఎస్ఎస్ఆర్' షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ప్రతి ఇంటి నుంచి
మహిళా పారిశ్రామికవేత్త రావాలి



ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ విజయవాడలో ఈ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ తర్వాత తొలిసారిగా ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఎదుర్కొని రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ద్రౌపది ముర్ము జీవితం మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు. మహిళలు సంకల్పిస్తే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని ముర్ము నిరూపించారని ప్రశంసించారు.మహిళా శక్తిని చాటేందుకే విజయవాడలో ఈ మేళాను ఏర్పాటు చేశామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన 650 స్టాళ్లు మహిళల నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం, కొత్త వ్యాపార అవకాశాలు సృష్టించడం ఈ మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ ఉత్పత్తులు జాతీయ ఉత్పత్తులుగా మారాలని ఆకాంక్షించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను ప్రారంభించిన డ్వాక్రా ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా ఒక చరిత్ర సృష్టిస్తోందని చంద్రబాబు గుర్తుచేశారు. ప్రస్తుతం డ్వాక్రా సంఘాలు రూ.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుంటూ, లక్ష కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్నాయని, త్వరలోనే ఇది రూ.10 లక్షల కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలని ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. త్వరలోనే పది లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చూడబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆరు కోట్ల మందిని వ్యాపారవేత్తలుగా మార్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని, ఆయన స్ఫూర్తి ప్రశంసనీయమని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే తమ ఆశయమని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక చర్యలు చేపట్టారని కొనియాడారు. మహిళలను ఇకపై కేవలం లఖ్‌పతి దీదీలుగానే కాకుండా కరోడ్‌పతి దీదీలు గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వాలు అడుగులు వేయాలి. స్వయం సహాయక సంఘాల ద్వారా దేశవ్యాప్తంగా మహిళల్లో అద్భుతమైన ఆర్థిక, సామాజిక చైతన్యం వచ్చింది. వారి ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్, ప్యాకింగ్, , డిజిటల్ మార్కెటింగ్ నెట్‌వర్కింగ్ కల్పించడం ద్వారా మధ్యవర్తుల వ్యవస్థను పూర్తిగా తొలగించాలి. వికసిత్ భారత్ సాధనలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకం అని రాష్ట్రపతి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ... ఢిల్లీ వెలుపల తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సరస్ మేళాకు విజయవాడ వేదిక కావడం ఏపీకే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తాము ప్రారంభించిన డ్వాక్రా పొదుపు ఉద్యమం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు ఏకంగా రూ.69,000 కోట్ల టర్నోవర్ సాధించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచాయి. ఇప్పటికే ఏడాది కాలంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాం. రాబోయే రోజుల్లో 10 లక్షల మంది మహిళలను ఎంట్రప్రెన్యూర్లుగా మార్చడమే మా లక్ష్యం. పొదుపు సంఘాలు నేడు వ్యాపార సంస్థలుగా ఎదిగాయి, త్వరలోనే ఇవి అంతర్జాతీయ బ్రాండ్లుగా అవతరిస్తాయి అని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఏపీలోని మహిళా సంఘాల ఉత్పత్తుల గ్లోబల్ మార్కెటింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్వయం ఏపీ బ్రాండ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇకపై ప్రముఖ ఈ–కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్

ఇస్లాంలోకి మారితే బీసీ రిజర్వేషన్ వర్తించదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (సింగిడి)

హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారినంత మాత్రాన తమిళనాడులోని బీసీ ముస్లిం (బీసీఎం) రిజర్వేషన్ ప్రయోజనాలు పొందలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ శ్రీ చంద్రశేఖర్‌తో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. హిందూ సామాజిక వ్యవస్థ నుంచి ఇతర మత సామాజిక వ్యవస్థలోకి మారిన వ్యక్తి.. గతంలో తనకు ఉన్న సామాజిక వెనుకబాటుతనాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) కింద రిజర్వేషన్ కోరలేరని ధర్మాసనం పేర్కొన్నట్లు బార్ అండ్ బెంచ్ వెల్లడించింది. మత మార్పిడి జరిగినంత మాత్రాన గుర్తింపు పొందిన వెనుకబడిన ముస్లిం సమాజాల్లో ఏదో ఒక దానికి చెందినవారిగా పరిగణించలేమని స్పష్టం చేసింది.తమిళనాడు ప్రభుత్వ ఉత్తర్వు ఏంటి: 2024 మార్చి 9న తమిళనాడు ప్రభుత్వం ఓ ఉత్తర్వు జారీ చేసింది. వెనుకబడిన తరగతులు (బీసీ), అత్యంత వెనుకబడిన తరగతులు (ఎంబీసీ), డీనోటిఫైడ్ కమ్యూనిటీలు (డీఎన్‌సీ), షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) చెందినవారు ఇస్లాంలోకి మారితే.. వారికి బీసీ ముస్లిం కేటగిరీలో కమ్యూనిటీ సర్టిఫికెట్లు ఇచ్చి రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించాలని అందులో పేర్కొంది. అయితే, ఈ ఉత్తర్వును మద్రాస్ హైకోర్టు రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించింది. తమిళనాడులో బీసీ ముస్లింలుగా గుర్తించిన ఏడు సమాజాల్లో సభ్యత్వం జన్మ ఆధారంగా నిర్ధారితమవుతుందని, మతం మారడం వల్ల మాత్రమే వాటిలో సభ్యత్వం లభించదని తెలిపింది. ఈ తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ఏడు ముస్లిం సమాజాల అంశంతమిళనాడులో బీసీ ముస్లిం కేటగిరీ కింద అన్సార్, దెక్కనీ ముస్లింలు, దుబేకులా, లబ్బాయిస్ (రోవ్‌థర్, మరక్కాయర్ సహా), మాపిళ్ల, షేక, సయ్యద్ సమాజాలను గుర్తించారు.

కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం

హైదరాబాద్, అక్టోబర్ 15 (సింగిడి)

తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ దుమారం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రజలు కలిసి మీ ఉద్యోగం ఊడగొట్టకుండా చూసుకోవాలంటూ సీఎం రేవంత్‌ను హెచ్చరించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలకు, విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్ రావు విమర్శించారు. కనీసం బొగ్గు నిల్వలు సిద్ధం చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు కోతలు మొదలయ్యాక అధికారులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరించడం సరికాదని వ్యాఖ్యానించారు. నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ ప్రభుత్వం తప్పును అధికారులపైకి నెట్టిందని హరీశ్ రావు ఆరోపించారు. ఇప్పుడు విద్యుత్ సంక్షోభం విషయంలోనూ అదే పద్ధతిని అనుసరిస్తోందని విమర్శించారు. ఎల్‌నినోను కొవిడ్ లాంటి విపత్తుతో సీఎం పోల్చడంపైనా హరీశ్ రావు స్పందించారు. వీటన్నింటికంటే మీ పాలనే పెద్ద విపత్తు అని ఎందుకు గుర్తించడం లేదంటూ ప్రశ్నించారు. అధికారుల ఉద్యోగాలు తీసేస్తామని హెచ్చరించే ముందు ప్రభుత్వం తన వైఫల్యాలను గుర్తించాలని హితవు పలికారు.

సింగరేణిని ప్రైవేటీకరించబోం

సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా మార్చుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంస్థకు భారీగా బకాయిలు పెట్టి ఆర్థికంగా దెబ్బతీశారని విమర్శించారు. అప్పట్లో సంస్థను నిర్వీర్యం చేసిన నాయకులు, ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థ ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఆధారాలు లేని విమర్శలను ప్రజలు, కార్మికులు పట్టించుకోవద్దని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే సింగరేణిని కాపాడిందని, ఇప్పుడు కూడా సంస్థ ప్రయోజనాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

మున్సిపల్ ఎన్నికలకు కూటమి సీట్ల పంపకం ఖరారు

విజయవాడ, అక్టోబర్ 15 (సింగిడి)

ఆంధ్రప్రదేశ్‌లో అధికార టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి రాబోయే పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2026లో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకం ప్రక్రియను పూర్తి చేసింది. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు గాను ఏ పార్టీ ఎక్కడ పోటీ చేయాలో స్పష్టతనిస్తూ కూటమి నాయకత్వం తుది నిర్ణయం తీసుకుంది. ఈ పంపకాల్లో, ఇటీవలి సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే తెలుగుదేశం పార్టీకి సింహభాగం దక్కింది.

కార్పొరేషన్ల కేటాయింపు ఇలా..

రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల విషయానికి వస్తే, టీడీపీ 11 స్థానాల్లో పోటీ చేయనుంది. జనసేన పార్టీకి 4, బీజేపీకి 2 కార్పొరేషన్లను కేటాయించారు. గ్రేటర్ విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి కీలక నగరాల భవిష్యత్తును ఈ పంపకం నిర్దేశించనుంది. విశాఖ, గుంటూరు, తిరుపతి, మచిలీపట్నం వంటి ప్రధాన కార్పొరేషన్లను టీడీపీ తన వద్ద ఉంచుకోగా, విజయవాడ, కాకినాడ, శ్రీకాకుళం, ఏలూరు కార్పొరేషన్లలో జనసేన అభ్యర్థులు బరిలోకి దిగనున్నారు. ఇక, రాజమహేంద్రవరం, అనంతపురం కార్పొరేషన్లను బీజేపీకి కేటాయించారు.

మున్సిపల్ కార్పొరేషన్ల కేటాయింపు (17)

1. శ్రీకాకుళం – JSP
2. విజయనగరం – TDP
3. గ్రేటర్ విశాఖపట్నం – TDP
4. కాకినాడ – JSP
5. రాజమండ్రి – BJP
6. ఏలూరు – JSP
7. మచిలీపట్నం – TDP
8. విజయవాడ – JSP
9. మంగళగిరి–తాడేపల్లి – TDP
10. గుంటూరు –TDP
11. ఒంగోలు – TDP
12. నెల్లూరు – TDP
13. కడప – TDP
14. కర్నూలు – TDP
15. అనంతపురం – BJP
16. తిరుపతి – TDP
17. చిత్తూరు – TDP

కార్పొరేషన్లతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల విషయంలోనూ కూటమి స్పష్టమైన అవగాహనకు వచ్చింది. ఈ జాబితాలోనూ టీడీపీ ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తోంది. మొత్తం 106 స్థానాల్లో 78 మున్సిపాలిటీలను టీడీపీకి కేటాయించగా, జనసేన 21 చోట్ల, బీజేపీ 7 చోట్ల పోటీ చేయనున్నాయి. పార్టీల బలాబలాలు, సామా

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి





సిద్ధిపేట బ్యూరో, అక్టోబర్ 15 (సింగిడి): బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులకు ఆదేశించారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు, ఎర్రచెరువు, మచ్చవానికుంటా, నర్సాపురం చెరువు, రంగదాంపల్లి చెరువుల వద్ద సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను జిల్లాలో క్రితం కంటే ఈ ఏడాది అంగరంగ వైభవంగా సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కోమటి చెరువు వద్ద పారిశుద్ధ్యం నిర్వహణ లోపాలు లోపాలు ఉండడం వల్ల నిర్వహణ ఇన్చార్జిలు, టూరిజం డిపార్ట్మెంట్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పండుగ బతుకమ్మ అని సద్దుల బతుకమ్మ వరకు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యంతో పాటు నిర్వహణ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. టూరిజం అధికారి కలెక్టరేట్ కి రావాలని టూరిజం శాఖ సిబ్బందిని హెచ్చరించారు. టూరిజం మరియు మున్సిపల్ అధికారులు సమన్వయంతో పగడ్బందీగా కోమటి చెరువు పై ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. చెరువుల వద్ద మహిళలు, పిల్లలు, పెద్దలు లోపలికి వెళ్లకుండా సైన్ బోర్డులు పెట్టాలని, ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర వస్తువులు ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ ఏర్పాటు, సద్దుల బతుకమ్మ వరకు మిగతా రోజుల వరకు స్థానిక మహిళలు వేసే చిన్న బతుకమ్మను వ్యర్థాలను ప్రతి రోజు శుభ్రం చేయాలని, మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, రహదారుల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. మహిళలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసర మైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన బారికేడ్లు, లైటింగ్, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ డిఈ ప్రేరణ, సిబ్బంది, పోలీస్ అధికారులు, స్థానిక వార్డు ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

జూంటుపల్లి ప్రాజెక్ట్ కాల్వల అధినీకరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 15 (సింగిడి): జిల్లా పరిధిలోని యాలాల్ మండలం జూంటుపల్లి ప్రాజెక్ట్ ఎడమ కాల్వాల ఆధునీకరణ పనులను తాండూర్ ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి బుధవారం ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వల ఆధునికరణ కోసం 5.71కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు చెప్పారు. నియోజక వర్గంలో సాగునీటి మౌలిక సదుపాయల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రైతులు చివరి ఆయకట్టు వరకు నిరంతరం సాగునీటిని అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎడమ, కుడి కాల్వల ఆధునీకరణ ద్వారా నీటి వృథా కాకుండా సులభంగా సాగునీటి లభ్యత జరుగుతుందని చెప్పారు. రైతులకు సాగునీటిని అందించాలన్న ఆలోచన లేకపోవడంతో కాల్వల ఆధునీ కరణకు నోచుకోలేదని ఆయన అన్నారు. 100 కోట్ల నిధులతో చేపట్టిన కోటపల్లి ప్రాజెక్టు పనులను తుది దశకు చేరుకున్నాయని ఆయన చెప్పారు. నేడు జూంటుపల్లి పనులు లాంచానంగా ప్రారభించు కోవడం శుభపరిణామమని అన్నారు. రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూడటమే ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం



- స్వచ్ఛ భారత్‌లో వారి కృషి అమోఘం
- మాజీ డిప్యూటీ మేయర్ సతీమణి నాగరాణి శ్రీనివాస్ గుప్తా

జవహర్ నగర్, అక్టోబర్ 15 (సింగిడి): పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘమని స్వచ్ఛభారత్‌లో వారి కృషి అభినందనీ యమని మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాసగుప్త సతీమణి నాగరాణి గుప్తా పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య మహిళా కార్మికులకు మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి నాగరాణి శ్రీనివాస్ గుప్త బతుకమ్మ పండుగ కానుకగా బుధవారం చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయమని వారి సేవలను గుర్తించి వారికి అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణలోని మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదని పండుగ వేళ పారిశుధ్య మహిళా కార్మికుల ముఖంలో చిరునవ్వు చూడడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఎర్ర శ్రీనివాసరెడ్డి, రాజకుమార్, శ్రీమన్నారాయణ, మౌనిక రెడ్డి, వసంత, సవిత గౌడ్, భారతి ,రజిత, వనిత, మౌనిక, పలువురు మహిళా కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ దంపతులకు మహిళా కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వాతంత్ర్య సమరయోధులకుకేటాయించిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించండి

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు న్యాయం చేయండి



కీసర అక్టోబర్ 15 (సింగిడి): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కీసర సర్కిల్ చీర్యాల గ్రామంకి చెందిన ఫ్రీడమ్ ఫైటర్ కుమారుడు తన తండ్రికి కేటాయించిన ప్లాట్ ని 22 ఏ జాబితా నుండి తొలగించివారికి న్యాయం చేయాలని, కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రా మండల జవహర్ నగర్ గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధులకు కేటాయించిన (424)ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి, 22ఏ జాబితా నుండి తొలగించివారికి న్యాయం చేయాలని కోరుతూ ఫ్రీడమ్ ఫైటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జవహర్‌నగర్‌లోని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు చెందిన ఇళ్ల స్థలాలపై కొనసాగుతున్న నిషేధం కారణంగా, సుమారు 28 ఏళ్లుగా తమ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నామని అసోసియేషన్ ప్రతినిధులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య కారణంగా బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఇన్నేళ్లుగా ఎదురుచూస్తున్న తమకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ వినతిపై మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను గుర్తించి, వారి కుటుంబాలకు న్యాయం చేయడం ప్రభుత్వాల బాధ్యత అని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రీడమ్ ఫైటర్స్ అసోసియేషన్ తరఫున దొమ్మాటి శివకుమార్, రాజేంద్ర కుమార్, ప్రభాకర్, వెంకటరామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు

ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి



కొడంగల్, అక్టోబర్ 15 (సింగిడి): వికారాబాద్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో కొడంగల్ మండలంలోని సంగాయిపల్లి రెవెన్యూ గ్రామంలో బుధవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ అధికారి ఎంఏ సత్తార్ మాట్లాడుతూ,రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యత, సాగు విధానం, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలు, పంట నిర్వహణ పద్ధతులు మరియు ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ రాయితీలతో పాటు డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు, నీటి కుంటల నిర్మాణం, తీగజాతి కూరగాయల పందిరి సాగు తదితర ఉద్యానశాఖ పథకాల గురించి అవగాహన కల్పించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని, నీటి కుంటల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆధునిక సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకొని వ్యవసాయ ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు.రైతులు ఉద్యానశాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలపై అవగాహన పెంపొందించుకొని, అర్హతకు అనుగుణంగా ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిహెచ్ చంద్రశేఖర్,ఉద్యానవన విస్తరణ అధికారి బాబ్యానాయక్,గ్రామ సర్పంచ్ హనుమయ్య, ఎకోపామ్ కంపనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకూడదు

జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15 (సింగిడి): జిల్లాలో ప్రభుత్వం పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను నిర్దేశించిన గడువులోగా సాధించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఉమాశంకర్ తో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి ఏం పి డి ఓ లు, ఎం పి ఓ లు, ఎ పి ఎం లతో జూమ్ సమావేశము నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు, వి బి జి రామ్ జి పనులు మండలాలలో వంద శాతం పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఆయా అంశాలపై మండలాల వారీగా సాధించిన పురోగతిని సమీక్షించారు. సంబంధిత అధికారులు తమ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి, వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించి ఫార్మ్ పాండ్స్, సోప్ కిట్స్, అటవీ భూములకు సంబంధించిన అంశాల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంతో ప్రతి అంశంపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి మండలంలో ఆయా అంశాల అమలు తీరు, సాధించిన పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను సమీక్షించారు. పనుల అమలులో వెనుకబడిన మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పురోగతిని మెరుగుపరి చేందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మండలం వారీగా వి ఓ బిల్డింగ్ పనులు, కమ్యూనిటి కాంప్లెక్స్ పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఫార్మ్ పాండ్స్ పనులు, సోప్ కిట్స్ పంపిణీ, అటవీ భూములకు సంబంధించిన అంశాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవు తున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ పనులను వేగవంత ంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మం జూరైన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల అర్హతల పరిశీలనా పై సుస్పనలు చేశారు. క్షేత్ర స్థాయి తనిఖి, పత్రాల పరిశీలనా డేటా నమోదు పారదర్శకంగా పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. సమావేశం లో డి ఆర్ డి ఎ శ్రీనివాస్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ,మిషన్ భగీరథ రవి కుమార్, హౌసింగ్ పి డి మాతృ నాయక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15 (సింగిడి): వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బీజేపీ నాయకులు, కౌన్సిలర్ లావణ్య సురేందర్ బాబు, 26వ వార్డు కౌన్సిలర్ వేణుగోపాల్ తదితర బీజేపీ నాయకులతో కలిసి బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ మరియు దిశ కమిటీ సభ్యులు వడ్ల నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎంపీ ల్యాడ్స్ నిధులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే పన్నులు, ట్రేడ్ లైసెన్సుల ద్వారా మున్సిపాలిటీ నిర్వహణ కొనసాగుతుందని, అందువల్ల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం మున్సిపాలిటీ బాధ్యత అని తెలిపారు. అమృత్ 2.0 కింద 12 కోట్ల రూపాయలు , స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్ బి ఎం) వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారానే మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ బాబు ,బీజేపీ సీనియర్ నాయకులు శివరాజ్, పట్టణ బీజేపీ అధ్యక్షురాలు యాష్మీ శిరీష, పోకల సతీష్, అమర్, బీజేపీ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులు సుచరిత, నరోత్తమ్ రెడ్డి, సునీల్, వ్యాపారవేత్త రామచంద్రయ్య, బీజేపీ యువ నాయకులు చరణ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయాల ఏర్పాటుకు నిధుల మంజూరు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం



సిద్ధిపేట, అక్టోబర్ 15 (సింగిడి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా సిద్ధిపేట జిల్లాలోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 7.56 లక్షల నిధులు విడుదల చేసిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల, యువతకు గ్రంథాలయాలను చేరువ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ఫైలట్ ప్రాజెక్టు కింద సిద్దిపేట జిల్లాలోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.పాఠ గ్రంథాలయ శాఖ, హైదరాబాద్ వారి మౌఖిక ఆదేశాల మేరకు, 2026 జూన్ 3 న జారీ చేసిన సూచనలను అనుసరించి నిధుల అంచనాలు రూపొందించినట్లు వివరించారు. ఒక్కో పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు కోసం గది మరమ్మతులకు రూ. 15,000, పాఠశాల గ్రంథాలయానికి పత్రికల కొనుగోలు కోసం 12 నెలలకు రూ. 12,000 చొప్పున మొత్తం రూ. 27,000 కేటాయించినట్లు తెలిపారు. ఈ లెక్కన 28 పాఠశాలలకు మొత్తం రూ. 7,56,000 నిధులు మంజూరయ్యాయన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు దరిపల్లి చంద్రం గారి ఆమోదంతో ఆయా పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీ చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులు 2026 అక్టోబర్ 13 న ఆయా కమిటీల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. జిల్లాలోని 28 పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పాఠశాలల కమిటీలను కోరినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థుల్లో పఠనాసక్తి పెరగడంతో పాటు, విజ్ఞానం, పోటీ పరీక్షల సన్నద్ధతకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ సౌజన్యంతో 25 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ

కంటి అద్దాలు పంపిణీ చేసిన దమ్మని శ్రావణ్ కుమార్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల గ్రామంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వారి సౌజన్యంతో పేద ప్రజలకు కంటి పరీక్షలు జరిగిన తర్వాత అవసరమైన 25 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు లైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ దమ్మని శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా కంటిఅద్దాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో. గ్రామ పెద్దలు సున్నం శ్యాం రావు, శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బి రంగయ్య, కమ్మరి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోండి

- రాగిరి మోహన్ రెడ్డి



నాచారం,అక్టోబర్ 15 (సింగిడి): మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నాచారం డివిజన్ లో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం రామ్ రెడ్డి నగర్ లోని వివిధ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విద్యావతిని కలుసుకుని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవలసినదిగా కోరుతూ వారికి నమోదు ఫామ్ అందజేయడం జరిగినది. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల భాగస్వామ్యం కీలకమని, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, అభిషేక్ గౌడ్, డివిజన్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, దయానంద్ గౌడ్, ఆనంద్ కుమార్, ఓరుగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

24 డివిజన్ల పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ నూతన కమిటీల ప్రారంభోత్సవం



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (సింగిడి): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సమన్వయ కమిటీకి అనుసంధానంగా, సీఎం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24 డివిజన్లకు నూతనంగా ఏర్పాటు చేసిన పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ కమిటీల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు కె. దీపక్ జాన్ , మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ సామ రామ్మోహన్ రెడ్డి , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రభుత్వ సమన్వయకర్త కల్లోజు రవికుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నూతన కమిటీల సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు సమాజంలో ఐక్యత, సేవాభావం, శాంతి, సోదరభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవా కార్యక్రమాల్లో, సమాజ సంక్షేమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ చైర్మన్ మరియు అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ గోడి శేఖర్ , కార్యదర్శి బిషప్ ఎం. ఎస్. సామ్యూల్ పీటర్ , కోశాధికారి రెవరెండ్ దయానిధి , ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు, సంయుక్త కార్యదర్శి సి. హెచ్. బెల్తాజర్ రాజు , న్యాయ సలహాదారు డాక్టర్ ప్రదీప్ శ్యామ్ , నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాస్టర్ జి. రాజశేఖర్ పాల్గొన్నారు.నియోజకవర్గంలోని 24 డివిజన్ల నూతన ఫెలోషిప్ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, డి సి సి కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గంలోని పాస్టర్ల మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సుభాష్ నగర్ ప్రజలకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం

మండాది మల్లన్న జ్ఞాపకార్థం డాక్టర్ నరేంద్ర కుమార్ అంబులెన్స్ బహుకరణ

అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్,అక్టోబర్ 15 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మిత్రులు డాక్టర్ నరేంద్ర కుమార్ తండ్రి మండాది మల్లన్న జ్ఞాపకార్థం అంబులెన్స్ వాహనం సుభాష్ నగర్ ప్రజలకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించడంతో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై అంబులెన్స్ ను ప్రారంభించారు. డాక్టర్ నరేంద్ర ను ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ, రమణ, తేజ గుప్త, గుబ్బల తేజ, అడపా శేషు తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

Editorial

ఆకాశం వైపు అడుగులు.. నేలను కోల్పోతున్నామా?

చంద్రుడిపై అడుగులు వేయాలని, అంగారకుడి రహస్యాలను ఛేదించాలని, అంతరిక్షంలో కొత్త ప్రపంచాలను అన్వేషించాలని మానవ మేధస్సు నిరంతరం ముందుకు సాగుతోంది. ఈ విజయాలు శాస్త్రీయ పురోగతికి గర్వకారణాలు. అయితే అంతరిక్షంలో కొత్త చరిత్రను లిఖిస్తున్న మనిషి, తాను జీవిస్తున్న భూమి భవిష్యత్తును కూడా అంతే శ్రద్ధతో కాపాడుకోవాలి. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా 2026 ఫిబ్రవరి 27న ప్రకటించిన ఆర్టెమిస్ కార్యక్రమ మార్పులు చంద్రుడిపై మానవ అన్వేషణను మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యాన్ని చాటాయి. ఈ సాంకేతిక విజయాల స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చి కార్యాచరణ సాగితే అభివృద్ధికి మరింత సార్థకత చేకూరుతుంది. ఐక్యరాజ్యసమితి 2025 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నివేదిక ప్రకారం, 2000 నుంచి 2020 మధ్య ప్రపంచ అటవీ విస్తీర్ణం సుమారు పది కోట్ల హెక్టార్లు తగ్గింది. 2020 నాటికి ప్రపంచ భూభాగంలో అడవుల వాటా 31 శాతంగా నమోదైంది. అటవీ నష్టానికి వ్యవసాయ విస్తరణ ప్రధాన కారణం. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, శాస్త్రీయ పరిజ్ఞానం, సమర్థవంతమైన విధానాలు, ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి సంపదను పునరుద్ధరించే అవకాశాలు ఇంకా ఉన్నాయి.

ప్రకృతి పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ప్రకృతిని కాపాడుకోవడం ప్రభుత్వాలు, పర్యావరణ సంస్థలకే పరిమితమైన బాధ్యత కాదు. అడవులతో మమేకమై జీవిస్తూ, తరతరాలుగా ప్రకృతి వనరులపై అనుభవజ్ఞానాన్ని సంపాదించిన ఆదివాసీ సమాజాల నుంచి ప్రపంచం నేర్చుకోవాల్సింది చాలానే ఉంది. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం 2025 ఏప్రిల్‌లో ప్రచురించిన 'స్టేట్ ఆఫ్ ది వరల్డ్స్ ఇండిజినస్ పీపుల్స్' నివేదిక వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ఈ సమాజాల పాత్రను స్పష్టం చేసింది. ప్రపంచ జనాభాలో వారి వాటా సుమారు ఐదు శాతమే అయినప్పటికీ, భూమి, అడవులు, జీవవైవిధ్య పరిరక్షణలో వారి అనుభవానికి అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది. ప్రకృతితో వారి అనుబంధం కేవలం జీవనోపాధికే పరిమితం కాదు. అది సంస్కృతి, సంప్రదాయం, సామూహిక జీవనం, ఆధ్యాత్మిక విశ్వాసాలతో ముడిపడి ఉంటుంది. స్థానిక విత్తనాల సంరక్షణ, ఔషధ మొక్కలపై అవగాహన, నీటి వనరుల నిర్వహణ, అడవులపై ఆధారపడిన జీవన విధానాలు పర్యావరణ పరిరక్షణకు గణనీయంగా తోడ్పడగలవు. అయితే ఈ సమాజాల అనుభవాన్ని గుర్తించడం మాత్రమే సరిపోదు. వారి భూమి, జీవనోపాధి, సాంస్కృతిక గుర్తింపు, చట్టబద్ధమైన హక్కులకు రక్షణ కల్పించాలి. స్థానిక అనుభవజ్ఞానాన్ని ఆధునిక శాస్త్రీయ పరిశోధనతో సమన్వయం చేస్తే ప్రకృతి పరిరక్షణ మరింత ప్రభావవంతంగా మారుతుంది.

హక్కుల గౌరవంతోనే సమగ్ర అభివృద్ధి భారతదేశంలో ఆదివాసీ సమాజాల హక్కులు, జీవనోపాధి, సాంస్కృతిక గుర్తింపును పరిరక్షించేందుకు రాజ్యాంగం, చట్టాలు కీలకమైన ఆధారాలను కల్పిస్తున్నాయి. రాజ్యాంగంలోని 342వ అధికరణం షెడ్యూల్డ్ తెగల గుర్తింపునకు సంబంధించినది. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక స్వపరిపాలనకు 1996 పీసా చట్టం, అటవీ నివాసుల హక్కుల గుర్తింపునకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రాధాన్యం కలిగి ఉన్నాయి. అయితే చట్టాల ప్రయోజనం అర్హులైన ప్రజలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుంది. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2026 ఆగస్టు 12న రాజ్యసభకు అందించిన సమాచారం ప్రకారం, జూన్ 30 నాటికి దేశవ్యాప్తంగా అటవీ హక్కుల చట్టం కింద దాదాపు 54,01,561 దరఖాస్తులు అందాయి. వాటిలో 25,42,359 హక్కుల పత్రాలు జారీ కాగా, 18,13,232 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి; 10,45,970 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. జారీ చేసిన పత్రాల్లో 24,18,197 వ్యక్తిగత హక్కులకు, 1,24,162 సామూహిక హక్కులకు సంబంధించినవి గా తెలుస్తుంది. ఈ వివరాలు హక్కుల గుర్తింపుతో పాటు దరఖాస్తుల పరిష్కారం, తిరస్కరణలకు స్పష్టమైన కారణాలు తెలియజేయడం, నిబంధనల ప్రకారం పునఃపరిశీలనకు అవకాశం కల్పించడం వంటి అంశాల ప్రాధాన్యాన్ని సూచిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, అటవీ శాఖలు, గ్రామసభలు సమన్వయంతో పనిచేస్తే హక్కుల అమలు మరింత మెరుగుపడుతుంది. అంతరిక్షాన్ని చేరడం మానవ మేధస్సుకు నిదర్శనం. భూమిని భావితరాలకు భద్రంగా అందించడం ఆ మేధస్సుకు అసలైన బాధ్యత. ప్రకృతిని కాపాడే అభివృద్ధి, ఆదివాసీ హక్కులను గౌరవించే పాలన, స్థానిక జ్ఞానానికి గుర్తింపు కలిసినప్పుడే ప్రగతికి సంపూర్ణ అర్థం చేకూరుతుంది. భావితరాలు గర్వంగా చదివే అంతరిక్ష విజయాల చరిత్రను లిఖించడమే కాదు.. అవి గర్వంగా జీవించేలా పచ్చని భూమిని వారసత్వంగా అందించడమే మానవ ప్రగతికి అసలైన విజయం.

– ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
ఫోన్: 9640466464

తెలుగు సాహిత్యంపై

తెన్నేటి చెరగని సంతకం

నేడు తెన్నేటి సూరి వర్ధంతి

తెలుగులో ప్రముఖ కవులు, రచయితలలో ఒకరు తెన్నేటి సూరి. అభ్యుదయ కవి. నవలాకారుడు, అనువాదకుడు. తన భావజాలాన్ని ఆవిష్కరించడానికి ఆయన... కథ, వ్యాసం, కవిత, గేయం, నాటకం, నవల, అన్ని సాహిత్య ప్రక్రియలను ప్రజల గుండె తలుపులను తట్టే సాధనాలుగా వాడుకున్నాడాయన. అలనాటి మేటి పత్రికలు భారతి, ఆంధ్ర పత్రికల సహాయ సంపాదకునిగా బాధ్యతలు నిర్వహిస్తూనే తన సాహితీ క్షేత్రం సుసంపన్నం చేయ గలిగిగారు.



తెన్నేటి సూరి పేరుతో మొట్టమొదట స్ఫురించేది ఆయన చారిత్రక నవల... ఛంఘిజ్‌ఖాన్. 12, 13 శతాబ్దాలలో మంగోల్‌లో జన్మస్థలంగా, ఎడారిలో ఒక మహా సామ్రాజ్యాన్నే నిర్మించిన విజేత చంఘిజ్‌ఖాన్. అది కత్తి మీద సాములాంటి రచనలో చరిత్రలో జరిగిన సంఘటనలను వక్రీకరించకుండా, హెన్రీ హౌవర్త్ దంపతులు రచించిన మంగోల్ చరిత్రను ఆధారంగా చేసుకొని, లోతుగా అధ్యయనం చేసి, చేయి తిరిగిన నవలాకారునిగా అద్భుత రచనతనదైన శైలిలో రచించారు. ఆ ప్రచురణ విశేష ప్రజాదరణ పొందింది. తెన్నేటి సూరి చెంఘిజ్ ఖాన్ తొలిగా ఆంధ్రపత్రిక, 1950 సెప్టెంబరు నుంచి ధారావాహికంగా ప్రచురింప బడింది. సెప్టెంబరు 1998) రేడియో నాటకంగా శ్రీ ఇంద్రగంటి శ్రీకాంతశర్మ అనుసరించి ప్రసారం చేశారు. ఆంధ్ర పత్రికలో ఆయన వ్రాసిన ధారావాహికను నవలా రూపంలో విశాలాంధ్ర వారు ప్రచురించగా, 1956 లో ప్రచురించబడిన ఒక నవల ఎనిమిది పునర్ముద్రణలు జరుపుకోవడం రచయిత గొప్పతనమే.

అభ్యుదయ కవి, కథారచయిత, నాటకకర్త. ఛంఘిజ్ ఖాన్ నవలా రచయితగా సుప్రసిద్ధుడు. భారతి, ఆంధ్ర పత్రికలలో 1945–1957లలో పత్రికా రచయితగా పనిచేశాడు. సూరి 1911లో కృష్ణా జిల్లా తెన్నేరులో వెంకట లక్ష్మమ్మ, తండ్రి తిరుమలరావు దంపతులకు జన్మించాడు. పుట్టిన ఊళ్లోనే ప్రాథమిక విద్య పూర్తిచేసి, పై చదువులకి బందరు వెళ్లాడు. అక్కడే సాహిత్య రచనా వ్యాసంగానికి అంకురార్పణ జరిగింది. కొందరు పత్రికాధిపతులతో పరిచయం ఏర్పడింది. వారి మద్దతుతో ఓ ప్రెస్ లో ఉగ్యోగం లభించింది.

1940 దశకంలో స్వాంతంత్ర ఉద్యమం వువ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో , తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనలో, భుస్వామ్య వ్యవస్థలో, అణచివేతల నేపథ్యంలో చెలరేగిన రైతాంగ పోరాటం చోటు చేసుకున్న తరుణంలో , తన సొంత ఇంట్లో అందరూ కాంగ్రెస్ వాదులుగానే ఉన్నా, నిరంకుశత్వం ఎక్కడ ఉన్నా దానికి వ్యతిరేకంగా తన కలాన్ని ఝళిపించడం తక్షణ కర్తవ్యమని భావించారయన. ఇతర పత్రికల రచనలకు భిన్నంగా, తమ కుటుంబ సభ్యుల అభీష్టానికి వ్యతిరేకంగా రచన ప్రారంభించాడు. తాను పనిచేసే ప్రెస్సే ఒక సాహిత్య వేదికగా, ఒక చర్చా వేదికగా మలుచు కున్నారు.

ప్రెస్ లో పని చేస్తూనే ఆయా పత్రికలకి వ్యాసాలు రాయడం మొదలు పెట్టాడు. పనిచేసే ప్రెస్సే సాహిత్య వేదికగా, కార్మిక కర్షక కూడలిగా మారింది. మహిళా చైతనం కోసం పాటలు రాసాడు. ఫాసిజాన్ని ఖండించాడు. పిల్లల కోసం వారి బాణీల్లో పాటలు, బాల గేయాల రాసేవాడు. "గొడ్లకాడ" అనే నాటకం కూడా రాసి ప్రదర్శించాడు. తెలంగాణ రైతాంగ పోరాటం గురించి ఆంధ్ర ప్రాంతంలో సానుభూతి సంపాదించడం కోసం పాటలు రాసాడు.

పని చేస్తున్న ప్రెస్సు మూత పడ్డాక ఆంధ్రపత్రికలో చేరాడు. రచయితగా మన్ననలను పొందాడు. ఆంధ్ర పత్రిక సారస్వతాను బంధం సంపాదక బాధ్యతలు సమర్థ వంతంగా నిర్వహించాడు.

ప్రజానాట్య మండలికి ఎన్నో పాటలు రాసి వారికి అందించగా, సూరి రాసిన పాటల్ని బుర్రకథల్లో, ఇతర ప్రదర్శన కళారూపాల్లో ఉపయోగించి, కళాకారులు ఎన్నో పాటలు, కళారూపాల ద్వారా ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం చేశారు. సూరి తెలంగాణ రైతాంగ పోరాటంలో ఎంతో ప్రభావితుడయ్యాడు. కలంతోనే కాకుండా గళంతో పాడే పాటల రచయితగా తెలంగాణ పోరాటానికి నోటి పాటలను కంపోజ్ చేసేవాడు. ఆంధ్ర పత్రిక నైజాంలోకి ప్రవేశించేది కాదు. కానీ నోటి పాటలు నిరాఘాటంగా వెళ్ళి వ్యాప్తి పొందేవి. ఆయన పాటలు ప్రజల నోళ్ళలో చిరకాలం నిలిచాయి.

సూరి 1958, అక్టోబరు 16న ఈ లోకాన్ని వదిలి వెళ్ళినా, ఆయన పాడిన పాటలు, కూర్చిన బాణీలు నిత్య ఆయన్ని సజీవంగా ఉంచాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

తెన్నేటి సూరి (1911 – 1958 అక్టోబరు 16) తెలుగు రచయిత.

మిస్టర్ ఆసియా బిరుదు పొందిన

తొలి తెలుగు వాడు దండమూడి

నేడు దండమూడి రాజగోపాలరావు జయంతి





దండమూడి రాజగోపాలరావు (అక్టోబరు 16, 1916 – ఆగష్టు 6, 1981) భారత దేశ వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుడు. అసమాన బలశాలి, అసాధారణ శక్తి సంపన్నుడు. వెయిట్ లిఫ్టింగ్‌లో ఆయన 'ఆంధ్రభీమ, ఇండియన్ టార్జాన్', ఇండియన్ హెర్క్యులస్, జాయింట్ ఆఫ్ ఇండియన్ బిరుదులను పొందారు.
శరీర సౌష్టవ పోటీలో మిస్టర్ ఆసియా బిరుదును పొందిన తొలి ఆంధ్రుడే కాక తొలి భారతీయుడు. కృష్ణా జిల్లా ఉయ్యూరు సమీపంలోని గండిగుంటలో 1916 అక్టోబర్ 14న రైతు కుటుంబంలో జన్మించిన ఆయన కోడి రామ్మూర్తి నాయుని స్ఫూర్తితో బరువులు ఎత్తడంపై ఆసక్తి కలిగి, పెదపారుపూడి మండలం వాన పాములలో వెయిట్‌లిఫ్టింగ్ సాధన ప్రారంభించారు.



1938లో తొలిసారిగా పోటీల్లో పాల్గొని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ 1940లో మొదటిసారిగా రాష్ట్రస్థాయిలో చాంపియన్‌గా గెలుపొందారు. 1943 లండన్ ఒలింపిక్స్ ఆదిగా ... మూడు పర్యాయాలు దేశం పక్షాన విశ్వ క్రీడలకు ప్రాతినిధ్యం వహించారు. 1945లో జాతీయ స్థాయిలో 320 పౌండ్ల బరువు ఎత్తి విజేతగా నిలిచారు. 1948లో కోల్‌కతా వేదికగా జరిగిన ఆసియా బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొని... 'మిస్టర్ ఆసియా'గా గుర్తింపు పొందిన తొలి భారతీయుడు, అదీ తెలుగు వారు కావడం విశేషం. అలా 1948లో జరిగిన కామన్‌వెల్త్ పోటీల్లో పాల్గొన్న తొలి ఆంధ్రుడుగా నిలిచారు. 1945 నుంచి 1958 వరకు 13 ఏళ్లపాటు జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌గా గెలుపొందుతూ వచ్చారు.

ఆయన 1951లో ఢిల్లీలో జరిగిన ప్రథమ ఆసియా క్రీడోత్సవాలలో వెయిట్ లిఫ్టింగ్ పురుషుల సూపర్ హెవీ వెయిట్ (o105 కేజీలు) వర్గములో కాంస్య పతకాన్ని గెలుచు కున్నారు. రాజగోపాలరావు అనేక రాష్ట్రాలు, దేశాలలో ప్రదర్శనలిచ్చారు. తెలుగు రంగస్థల, సినిమా నటుడుగా 1963లో విడుదలైన నర్తనశాల సినిమాలోనూ, 1965లో విడుదలైన వీరాభిమన్యు సినిమాలోనూ, భీముని పాత్ర సమర్థ వంతంగా పోషించారు.

రాష్ట్ర ఒలింపిక్ సంఘం వ్యవస్థాపకుడిగా, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్‌కు చాలా ఏళ్లపాటు ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. విజయవాడలో సొంతంగా వ్యాయామశాల నెలకొల్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జిమ్‌ల ఏర్పాటుకు కృషి చేశారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులో స్థలం విరాళంగా ఇచ్చి... ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కారకులయ్యారు. ఆయన పేరు మీద ఉన్న ఇండోర్ క్రీడా ప్రాంగణానికి "దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం" అని నామకరణం చేశారు. దాన్ని నాట రాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య ప్రారంభించారు. రాజగోపాలరావు 1981, ఆగష్టు 6న మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

కనుమరుగవుతున్న

సంప్రదాయాలు..



తెలంగాణ నేల ప్రకృతిని సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపంగా దర్శించి, పూలనే దేవతలుగా కొలిచే అపురూప సాంస్కృతిక జీవన సౌందర్యం బతుకమ్మ పండుగ. స్త్రీత్వంలోని నైసర్గిక సృజనాత్మ కతను, శ్రమజీవుల వేదనను, కుటుంబ అనుబంధాల మాధుర్యాన్ని, సమాజ సమష్టి చైతన్యాన్ని ఏకసూత్రంతో బంధించే అరుదైన సాంస్కృతిక మహోత్సవమిది. తీరొక్క పూలను గోపురంలా పేర్చి గౌరమ్మను కొలవడం, లయాత్మక చప్పట్ల తాళాల నడుమ గొంతు కలిపి బతుకు గాథ లను ఆలపించడం, మాతృభూమి ఒడిలో ఆత్మీయతలను నెమరువేసుకోవడమే ఈ మహాపర్వపు మౌలిక అంతరార్థం. అయితే కాలగమనంలో చోటుచేసుకున్న పెనుమార్పులు, వినియోగ సంస్కృతి పెంచిన కృత్రిమ జాడ్యాలు, ఆడంబరాల వెనుక పరుగెత్తే యాంత్రిక జీవనం వల్ల ఈ వేడుకలోని సనాతన సంప్రదాయాలు క్రమంగా తెరమరుగవుతున్నాయి. దక్షిణ కాశీగా పేరొందిన జగిత్యాల జిల్లా చారిత్రక ధర్మపురి పుణ్యక్షేత్రం మొదలుకొని పల్లెల, పట్టణాలు, నగరాల వరకు యావత్ తెలంగాణ సమాజంలో నేడు చోటుచేసుకుంటున్న మార్పులను నిశితంగా పరిశీలిస్తే, సాంస్కృతిక అస్తిత్వ పరిరక్షణ ఎంతటి పెను సవాలుగా మారిందో స్పష్టమవుతోంది. పండుగ బాహ్య వైభవంలో మార్పులు రావడం కాలక్రమంలో సహజ పరిణామమే అయినా, దాని జీవధార అయిన అంతరంగిక ఆత్మను, పర్యావరణ స్పృహను కోల్పోవడం సమాజ మనుగడకే తీరని నష్టం.

శరదృతువు ఆరంభాన శరన్నవరాత్రుల వేళ, భాద్రపద బహుళ మహాలయ అమావాస్య నాటి 'ఎంగిలిపూల బతుకమ్మ'తో మొదలై ఆశ్వయుజ శుద్ధ దుర్గాష్టమి నాటి 'సద్దుల బతుకమ్మ' వరకు తొమ్మిది రోజుల పాటు సాగే ఈ ఉత్సవ శోభ వర్ణనాతీతం. ఉపాధి కోసం దూరతీరాలకు, మహానగరాలకు, గల్ఫ్ దేశాలకు వలసవెళ్లిన బిడ్డలంతా తమ మూలాలను వెతుక్కుంటూ సొంతగూటికి చేరే పవిత్ర వారధి ఈ పండుగ. అత్తవారింట్లో ఉన్న ఆడబిడ్డలు పుట్టింటికి చేరి, బాల్యస్మృతులను నెమరువేసుకుంటూ తోబుట్టువులతో గడిపే అపురూప వేళ ఇది. గతంలో ధర్మపురి గోదావరి పరివాహక ప్రాంతాలైనా, తెలంగాణలోని గ్రామీణ బీడు భూములైనా, చేల గట్లు, చెరువుల పరిసరాలు, గుట్టల వెంబడి పల్లెజనం స్వయంగా నడచి వెళ్లి పూలను సేకరించేవారు. "గునుగూ పూచే గుబురుల నిండా.. తంగేడు పూచే తరగల నిండా" అంటూ పాడుకుంటూ పసుపు వర్ణపు తంగేడు, తెల్లని గునుగు, కాట్లకుక్క, గుమ్మడి, రుద్రాక్ష, సీతమ్మజడలు, కట్లపూలు, బంతి, చేమంతులను కోసుకొచ్చేవారు. ఈ పూల సేకరణ కేవలం ఒక ఆచారం కాదు; అది తరతరాలుగా కొనసాగిన నిగూఢ ప్రకృతి పాఠశాల. ఏ పువ్వుకు ఎలాంటి ఔషధ గుణముందో, తంగేడులోని క్రిమినాశక శక్తి ఏమిటో, గుమ్మడి పువ్వుతో గౌరమ్మను ఎందుకు అర్చించాలో పెద్దలు చెబుతుంటే పిల్లలు ఆ జీవవైవిధ్య విజ్ఞానాన్ని సహజంగానే ఒంటబట్టించుకునేవారు. మోదుగాకులు, ఇస్తరాకులు, ఇత్తడి తాంబాలాలపై గుండ్రటి వలయాలుగా, ప్రకృతి వర్ణమాలలా పూలను వరుసలవారీగా శిఖరంలా అమర్చడంలో మహిళల విశిష్ట జ్యామితీయ కళా నైపుణ్యం ప్రతిఫలించేది.

ఈ తొమ్మిది రోజుల మహోత్సవంలో రోజుకొక విశిష్ట నైవేద్య సమర్పణ పవిత్ర ఆచారంగా నిలిచింది. ఎంగిలిపూల బతుకమ్మ నాడు నువ్వులు, బియ్యప్పిండి మొదలుకొని అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానే బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మల మీదుగా సాగి చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయన్నం, నువ్వుల సద్ది, కొబ్బరి సద్ది వంటి పంచభక్ష్యాల తయారీలో ఇంటిల్లిపాది నిమగ్నమయ్యేవారు. ఈ పిండివంటలు కేవలం నోరూరించే తినుబండారాలు కావు; వర్షాకాలం ముగిసి శీతాకాలం మొదలయ్యే సంధి కాలంలో వాతావరణ మార్పుల వల్ల సంక్రమించే రుగ్మతలను హరించే అద్భుత ఆయుర్వేద పోషకాహారాలు. ఇరుగుపొరుగుతో ఈ సద్దులను పంచుకోవడం వల్ల సమాజంలో పెచ్చుతగ్గులు సమసిపోయి, సమష్టి జీవన సౌభాగ్యం వెల్లివిరిసేది. సాయంసంధ్యా వేళల్లో పట్టువస్త్రాలు, పరికిణీలు ధరించిన మహిళలు, ముత్తైదువలు, ఆడపడుచులు నెత్తిమీద బతుకమ్మలను మోస్తూ చెరువు కట్టలు, ఊరి రచ్చబండలు, గోదావరి వంటి పుణ్యనదీ తీరాలకు బారులుతీరి వెళ్లే దృశ్యం కనులవిందు చేసేది.

పోటీలు నిర్వహించేటప్పుడు బతుకమ్మల ఎత్తు, ఆడంబరాల ఆధారంగా కాకుండా సహజ పూల వినియోగం, పర్యావరణహితం, సంప్రదాయ పాటల పరిజ్ఞానానికే ప్రథమ ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలి. సంప్రదాయం అంటే బాహ్య ప్రదర్శన కాదు; అది తరతరాల జాతి అస్తిత్వానికి, ప్రకృతిహిత జీవనానికి సజీవ ప్రతీక. స్వచ్ఛమైన తంగేడు పరిమళాలు, ఆర్తితో కూడిన మహిళల గళాల జానపద నాదం, పవిత్ర జలాలను శుద్ధిచేసే సహజ నిమజ్జనం తిరిగి పరిఢవిల్లినప్పుడే తెలంగాణ బతుకమ్మ పండుగకు అసలైన వైభవం, సార్థకత చేకూరుతాయి.

70వ తెలంగాణ రాష్ట్ర ఎస్‌జీఎఫ్ తైక్వాండో పోటీల్లో సిద్దిపేట జిల్లా విద్యార్థులకు ఐదు రజత పతకాలు



సిద్దిపేట జిల్లా, అక్టోబర్ 15 (సింగిడి): రంగారెడ్డి జిల్లా పరిగిలో నిర్వహించిన 70వ తెలంగాణ రాష్ట్ర ఎస్‌జీఎఫ్ అండర్--17 బాలబాలికల తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో సిద్దిపేట జిల్లా తైక్వాండో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఐదు రజత పతకాలు (సిల్వర్ మెడల్స్) సాధించారు. ఈ పోటీల్లో అండర్--49 కేజీల విభాగంలో ఎన్. సహస్ర,(అంబిటాస్ స్కూల్) అండర్--52 కేజీల విభాగంలో కే. సహస్ర,(మెరీడియన్ హై స్కూల్) అండర్--41 కేజీల విభాగంలో ఈ. నిశాంత్, (మెరీడియన్ హై స్కూల్) అండర్--78 కేజీల విభాగంలో బి. లోకేష్, (గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్) ఓవర్--78 కేజీల విభాగంలో ఎం. అభిలాష్ (గవర్నమెంట్ ఇంద్రనగర్ స్కూల్) రజత పతకాలు సాధించి సిద్దిపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. పతకాలు సాధించిన విద్యార్థులను సిద్దిపేట జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షులు వేలేటి రాధాకృష్ణ శర్మ, ఉపాధ్యక్షులు డాక్టర్ పెద్ది రామ్మోహన్, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నర్రా భాస్కర్ రెడ్డి, లు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విషయాన్ని సిద్దిపేట జిల్లా తైక్వాండో సంఘం కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు..

బొమ్మకల్‌లో సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

వేడుకలకు వచ్చే మహిళలకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు మేయర్ ఆదేశం



కరీంనగర్, అక్టోబర్15(సింగిడి): బొమ్మకల్‌లో ఏడు రోజుల సద్దుల బతుకమ్మ వేడుకల నేపథ్యంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు గురువారం నగరపాలక సంస్థ అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక ఆచారాలకు అనుగుణంగా నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల కోసం బతుకమ్మ ఆడే ప్రదేశాలతో పాటు చెరువు కట్ట వద్ద నిమజ్జన ఘాట్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జన ఘాట్ వద్ద విద్యుత్ దీపాలంకరణ, ధ్వని వ్యవస్థ, బారికేడ్లు, ప్రదేశాలను చదును చేయడం, తాగునీటి వసతి తదితర ఏర్పాట్లను తనిఖీ చేశారు. వేడుకలకు వచ్చే మహిళలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, నిమజ్జనం సజావుగా జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల వెంకటేష్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి...

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం...



సిద్దిపేట, అక్టోబర్, 15 (సింగిడి): మాటలు చెప్పడం కాదు ఇచ్చిన మాటను ఈ రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారికి న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేటలో తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..మీ సమస్యల గురించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానని అవసరమైతే అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని సంబంధిత మంత్రితో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత సంవత్సరానికి సంబంధించిన నాలుగు నెలల జీతాలు, ఈ సంవత్సరానికి సంబంధించిన ఆరు నెలల జీతాలు కలిపి మొత్తం పది నెలల జీతాలు పెండింగ్‌లో ఉండటం బాధాకరం అన్నారు. దసరా, బతుకమ్మ పండుగల లోపు మీకు రావాల్సిన పెండింగ్ జీతాలు, బకాయిలు విడుదలయ్యేలా జిల్లా కలెక్టర్ తో, సంబంధిత మంత్రి తో మాట్లాడి మీ సమస్యల పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని మీకు అండగా ఉంటూ హామీ ఇచ్చారు.

ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



మానకొండూర్,అక్టోబర్15(సింగిడి): మండల పరిధిలోని వెల్ది గ్రామంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోషిని, ఉప సర్పంచ్ రుద్రవరం సాయి కుమార్, వార్డు సభ్యులు కృష్ణవేణి, రాజశేఖర్, రేవన్, జోష్ణ, సరిత, స్వరూప, ప్రభాకర్, రాజు, సతీష్ పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీ సిద్ధివినాయక కళా బృందం ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామానికి చెందిన ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

చండీహోమంలో పాల్గొన్న మేయర్



మంచిర్యాల, అక్టోబరు 15 (సింగిడి): శరన్నవరాత్రి ఉత్సవాలు సింగరేణి గనుల ఆవరణల్లో భక్తిభావాన్ని వెల్లివిరియిస్తున్నాయి. అమ్మవారి పూజలు, చండీ హోమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది. ఇందులో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్‌కే-7, ఆర్‌కే న్యూటెక్ గనుల ఆవరణల్లో గురువారం నిర్వహించిన చండీ హోమంలో మేయర్ దర్ని మధుకర్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మేయర్ పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణలోనూ మేయర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేశ్, కార్పొరేటర్ కర్రె శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ సల్ల మహేశ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు పుదరి తిరుపతి, పిట్ కార్యదర్శులు రౌతు సత్యనారాయణ, మేధరి మహేందర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పేరం రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్‌దే!

- రాజకీయాల కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం
- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం.. మీడియాతో ప్రణవ్



జమ్మికుంట, అక్టోబర్ 14 (సింగిడి): రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీదే విజయమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాల కంటే ప్రజా సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తోందని ప్రణవ్ తెలిపారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ప్రజల ఆదరణే కాంగ్రెస్ పార్టీకి బలమని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ఉప ఎన్నిక వస్తే కాంగ్రెస్ విజయం ఖాయం

హుజురాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తే కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ప్రణవ్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్‌తో పాటు వేలాది మంది కార్యకర్తలు, మహిళల ఆశీస్సులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేస్తున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో హుజురాబాద్ నియోజకవర్గానికి ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. నియోజకవర్గంలో కనీస అభివృద్ధి పనులు కూడా చేపట్టని ప్రజాప్రతినిధులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు కొనసాగుతుందని ప్రణవ్ పేర్కొన్నారు.

సద్దుల బతుకమ్మకు రూ.25 లక్షల నిధులు

- మూడేళ్లలో 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం
- దళితబంధు నిధులను ఆపింది ఎమ్మెల్యే..
- పాడి కౌశిక్‌రెడ్డిపై వొడితల ప్రణవ్ విమర్శలు





జమ్మికుంట, అక్టోబర్ 15 (సింగిడి): సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను గురువారం పరిశీలించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది సద్దుల బతుకమ్మ వేడుకల కోసం ప్రభుత్వం రూ. 25 లక్షలు కేటాయించిందని, గతేడాదితో పోలిస్తే అదనపు నిధులు మంజూరు చేసిందని చెప్పారు. నియోజకవర్గవ్యాప్తంగా 17 ప్రాంతాల్లో వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని, లైటింగ్, వేదికలు, తాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

అభివృద్ధిపై కౌశిక్‌రెడ్డికి సవాల్

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ప్రణవ్ తీవ్ర విమర్శలు చేశారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడటం మానుకుని ప్రజలకు చేసిన అభివృద్ధి పనులపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. గత పదేళ్లలో ఒక్కఇల్లు కూడా నిర్మించలేని వారు, కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. సుమారు 18 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు మరో 22 వేల కార్డుల్లో చేర్పులు, తొలగింపులు చేపట్టినట్లు చెప్పారు. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాల అభివృద్ధికి రూ. 15 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామని, దయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. 67 వేల మంది రైతులకు రైతు భరోసా అందించడంతోపాటు రుణమాఫీ అమలు చేశామని, ఎస్టీపీలు, ట్రామా సెంటర్, ఏటీసీ సెంటర్ మంజూరుకు కృషి చేసినట్లు తెలిపారు.

దళిత బంధు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

దళిత బంధు నిధుల అమలుపై స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకానికి సంబంధించిన నిధుల విడుదల ప్రక్రియను ప్రారంభించిందని ప్రణవ్ పేర్కొన్నారు. దళిత బంధు పథకాన్ని అడ్డుకునేందుకు కౌశిక్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా విమర్శలకే పరిమితమవుతున్నారని మండిపడ్డారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నామని, అర్హులైన వారికి కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. జమ్మికుంట మండల, పట్టణ పరిధిలో 28 మంది లబ్ధిదారులకు రూ. 11 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

కొడంగల్ అభివృద్ధిని చూడాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టారని ప్రణవ్ అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల, కొడంగల్ బస్ డిపో ఏర్పాటు, గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, సాగునీటి వసతుల పెంపునకు కృషి చేశారని వివరించారు. ప్రస్తుతం కొడంగల్ విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ విప్‌గా ఉంటూ హుజురాబాద్ నియోజకవర్గానికి కౌశిక్‌రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజా సంక్షేమం కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రణవ్ స్పష్టం చేశారు.

భోగ్ భండారో!

- లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక
- బోర్లగూడెం తండాలో ఘనంగా నిర్వహణ





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (సింగిడి): ఆధునిక హైటెక్ యుగంలోనూ లంబాడీలు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార వ్యవహారాలను తండాల్లో కొనసాగిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. నైతిక, మానవీయ విలువలకు ప్రాధాన్యమిస్తూ తమ సంస్కృతిని పరిరక్షించుకుంటున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా ఉగాది, దసరా పండుగలకు ముందు లంబాడీలు భోగ్ భండారో పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

బోర్లగూడెం తండాలో ప్రత్యేక వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం తండాలో లంబాడీల ఆరాధ్యదైవాలైన శ్రీ బాలాజీ, శ్రీశ్రీ హేమాసాత్ మహారాజ్ దేవాలయంలో భోగ్ భండారో వేడుకలను గురువారం తండావాసులు ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు, తండా వాసులంతా విరాళాలు సేకరించి సమష్టిగా ఈ వేడుకలను నిర్వహించారు. తమ కోర్కెలు నెరవేరాలని దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఇంటి నుంచి కొబ్బరికాయలు తీసుకువచ్చి పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పిస్తారు.

తొమ్మిది పొయ్యిలపై తొమ్మిది రకాల నైవేద్యాలు

భోగ్ భండారో వేడుకల్లో భాగంగా లంబాడీలు తొమ్మిది కట్టెల పొయ్యిలపై తొమ్మిది రకాల వంటకాలను తయారు చేసి గిరిదేవతలకు నైవేద్యంగా సమర్పించడం ప్రత్యేకత. శ్రీరాం మహారాజ్‌కు (చుర్మో) బాలాజీకి పప్పుచారు, హనుమాన్‌కు (చుర్మో), లకన్ గిరి మహారాజ్‌కు (జల్ భోగ్), హేమాసాత్ మహారాజ్‌కు (బండారో), సేవాలాల్ మహారాజ్‌కు (కడావో), మేరామాయాడీకి (ఖీర్), సరస్వతీ దేవికి (చుర్మో), వాగోబాకు (చుర్మో) సమర్పించారు . పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో చప్పిడి పప్పన్నంతో అన్నదానం నిర్వహించారు. భక్తి, ఐకమత్యం, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు లంబాడీల సాంస్కృతిక వైభవాన్ని చాటి చెబుతున్నాయి. ఈ కార్యక్రమంలో పూజారి హట్కర్ శ్రీ రామ్ నాయక్, కమిటీ సభ్యులు, తండా నాయకులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డిది రైతుల పట్ల కక్షపూరిత పాలన

- రైతు బీమా అమలు చేయకుంటే సీఎం ఇల్లు ముట్టడిస్తాం
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు



సిద్దిపేట, అక్టోబర్, 15 (సింగిడి): రైతు బీమా రద్దుచేసి రైతు కుటుంబాల ఉసురు తీస్తున్న రేవంత్ రెడ్డి తీరు మార్చుకోకుంటే రైతులతో కలిసి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని హరీష్ రావు హెచ్చరించారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు బీమా రానీ కుటుంబాలతో హరీష్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల సభ్యులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో కొనసాగిన పథకాలు రేవంత్ రెడ్డి పిలిపివేశారని రైతు బీమా, కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు, వంటి అనేక పథకాలను ఎందుకు ఆపేశారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. 2026 ఆగస్టు 15 నుంచి రైతు బీమా, ఎల్ఐసి, ప్రీమియం చెల్లించకపోవడంతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా 3000 మంది సిద్దిపేట నియోజకవర్గంలో 22 మంది రైతు కుటుంబాలకు రైతు బీమా కింద ఐదు లక్షలు రాలేదని అన్నారు. రేవంత్ రెడ్డికి సోయి లేకపోతే, స్వయానా రైతు అయినా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టించుకోవాలి కదా అని విమర్శించారు. రైతు బీమా పథకాన్ని ఐక్యరాజ్యసమితి మెచ్చుకుందని ఇతర రాష్ట్రాల్లో సైతం రైతు బంధు అమలు చేస్తున్నారన్నారు కరెంటు కోతల విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని విద్యుత్ శాఖ చూస్తున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను పదవుల నుంచి విస్మరించాలని అన్నారు. గోదావరి జలాలను రిజర్వాయర్లకు ఎత్తిపోయకపోవడంతో రాష్ట్రంలో కరువు వచ్చిందని గత మూడు నెలలుగా రైతు బీమా ఆగిపోయిన నష్టపోయినా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యధావిధిగా రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని తెలిపారు.



శివపార్వతుల కల్యాణం.. భక్తి భావం



మంచిర్యాల, అక్టోబరు 15 (సింగిడి): సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఏరియాలోని గనులు, వివిధ విభాగాలతోపాటు జీఎం కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గాదేవి (మైసమ్మ) ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం శివపార్వతుల కల్యాణాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భజనలు, అన్నప్రసాద వితరణతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, ఉమారాణి దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణ వేడుకలు జరిగాయి. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం జీఎం కార్యాలయ ఉద్యోగులు, ఎస్‌అండ్‌పీసీ విభాగం సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో పాల్గొన్నవారికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. నవరాత్రుల్లో ఐదో రోజు అమ్మవారు లలితా త్రిపురసుందరీ దేవి అవతారంలో ఆకుపచ్చని వస్త్రాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక అలంకరణలు, పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వివిధ కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, శ్రీరాంపూర్ ఏరియా ప్రగతి నిరంతరం కొనసాగాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ ఆకాంక్షించారు. జీఎం కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కొలువుదీరిన అమ్మవారి అనుగ్రహంతో సంస్థ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. దసరా పండుగ రోజున ఆలయ ప్రాంగణంలో జమ్మిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారికి ఓడి బియ్యం, చీరే సారే సమర్పించిన మహిళలు



జమ్మికుంట, అక్టోబర్ 14 (సింగిడి): జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో ఆదిశక్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం, చీరే సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వేద పండితులు మండలేముల దుర్గాప్రసాద్ శర్మ తెలిపారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆదిశక్తి యూత్ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

పచ్చునూర్‌లో అధికారుల మాట బేఖాతరు

- అక్రమ ఇళ్ల నిర్మాణాలపై చర్యలకు బాధితుల డిమాండ్
- నిజాలు రాస్తే బెదిరిస్తారా?
- పచ్చునూర్ ఇందిరమ్మ ఇళ్ల వివాదంపై మండిపడుతున్న బాధితులు!



మానకొండూర్,అక్టోబర్15(సింగిడి): సమాజంలో వాస్తవాలను నిర్భయంగా బయటపెట్టే విలేకరిపై బెదిరింపులకు పాల్పడటం తీవ్ర విచారకరమని, ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పచ్చునూర్ గ్రామంలో జరుగుతున్న అక్రమాలపై 'సింగిడి' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమవ్వడంతో, తట్టుకోలేక విలేకరిని బెదిరింపులకు గురిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లను అక్రమంగా కొనుగోలు చేయడంపై గ్రామంలో తీవ్ర దుమారం రేగుతోంది. ఎల్కపల్లి శివ, శ్రీనివాస్ ప్రభుత్వ భూమి లో ఇందిరమ్మ ఇల్లును రూ. 4,20,000/- కు ఎలా కొనుగోలు చేస్తారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ లావాదేవీలపై బాధితులు ఇప్పటికే జిల్లా అధికారులకు 'ప్రజావాణి' లో లిఖితపూర్వకంగా దరఖాస్తు సమర్పించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎంపీఓ సతీష్‌రావు క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ ఇంటిని విక్రయించినట్లుగా భావిస్తున్న పాముల లింగయ్య, పాముల లక్ష్మి, పాముల నరేష్‌లు గ్రామానికి వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు మాట్లాడగలమని, అప్పటివరకు పనులు ఆపాలని ఎంపీఓ స్పష్టం చేశారు. అయితే, అధికారుల మాటలను ఏమాత్రం బేఖాతరు చేస్తూ ఎల్కపల్లి శివ, శ్రీనివాస్ లు అక్కడ నిర్మాణ పనులను మొండిగా ప్రారంభిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇళ్లను కొనుగోలు చేసి, అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తూ పనులు చేస్తున్న ఎల్కపల్లి శివ, శ్రీనివాస్ లపై తక్షణమే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు దావ నర్సయ్య – చిలుకమ్మ ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే వాస్తవాలు రాసిన విలేకరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.



బతుకమ్మ వేడుకల్లో మహిళలతో మమేకమైన కందుల సంధ్యారాణి.!!

గంగానగర్‌లో గోల్డీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

మహిళలతో మమేకమై బతుకమ్మ ఆడిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు



గోదావరిఖని, అక్టోబర్ 15 (సింగిడి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ వేడుకలు గోదావరిఖనిలో అంబరాన్నంటాయి. గంగానగర్‌లోని మిలీనియం క్వార్టర్స్ దుర్గామాత ఆలయం వద్ద గోల్డీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వాహకులు రంజిత్ నిర్వహించిన బతుకమ్మ సంబరాలు మహిళల కోలాహలం, ఆటపాటలు, సంప్రదాయ నృత్యాలతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ వేడుకలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సందడిలో భాగస్వాములయ్యారు.

సంప్రదాయాల పరిమళం.. ఆటపాటల సందడి!

మిలీనియం క్వార్టర్స్‌లోని దుర్గామాత ఆలయ ప్రాంగణం రంగురంగుల పూల బతుకమ్మలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తరలివచ్చి బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. కోలాటాలు, ఆటపాటలతో ఆ ప్రాంతమంతా పండుగ శోభను సంతరించుకుంది. మహిళలతో కలిసి కందుల సంధ్యారాణి బతుకమ్మ ఆడుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. పండుగ వేడుకల్లో మహిళలతో ఆత్మీయంగా మమేకమై సందడి చేశారు.

బతుకమ్మ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక!

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు. ఇలాంటి పండుగలు మన సంస్కృతిపై మమకారాన్ని పెంపొందించడంతోపాటు మహిళల మధ్య ఆత్మీయతను, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.

వేడుకల నిర్వహణపై నిర్వాహకులకు అభినందనలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలందరినీ ఒకచోట చేర్చి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించిన గోల్డీ ఈవెంట్స్ నిర్వాహకులు రంజిత్‌ను కందుల సంధ్యారాణి అభినందించారు. సంప్రదాయ పండుగల నిర్వహణ ద్వారా మన వారసత్వాన్ని కాపాడుకోవచ్చని, యువతరానికి తెలంగాణ సంస్కృతిపై అవగాహన కల్పించవచ్చని పేర్కొన్నారు.

పలువురి హాజరు

ఈ కార్యక్రమంలో కే. శంకర్ ప్రతాపరెడ్డి, చందర్ రావు, లింగయ్య, భవాని కమిటీ సభ్యులు, లింగమూర్తి, నాని, అశోక్, మహేష్, రాజగోపాల్, శ్రావణ్, విక్రమ్, రాజు సింగ్, నాగార్జున, సోనూ, సాయి, అభి, నిఖిల్, సందీప్, అరుణ్, బంటి, సూర్య తదితరులు పాల్గొన్నారు.



కార్మిక గర్జనతో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక!

కేటీఆర్ సభకు కార్మిక లోకం కదలివచ్చింది.. హక్కుల సాధనకు బీఆర్ఎస్ పోరుబాట!

కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్ ఘాటు వ్యాఖ్యలు



గోదావరిఖని అక్టోబర్ 15 (సింగిడి): సింగరేణి కార్మికుల సమస్యలు, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన కార్మిక గర్జన సభ విజయవంతం కావడం కార్మిక వర్గ ఐక్యతకు నిదర్శనమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. కార్మికుల నుంచి లభించిన స్పందన ప్రభుత్వ విధానాలపై నెలకొన్న అసంతృప్తిని ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి ప్రాంతంలో నిర్వహించిన కార్మిక గర్జన సభకు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడం సంతోషకరమని కొప్పుల ఈశ్వర్ అన్నారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్ పాల్గొన్న సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం కార్మిక వర్గంలో ఉన్న చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. సింగరేణిలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కార్మికులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి కార్మికుల హక్కులను కాపాడటమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీల అమలు, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, అవసరమైతే ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్ విమర్శించారు. ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను కార్మిక గర్జన సభ ప్రతిబింబించిందని వ్యాఖ్యానించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందిన సింగరేణి ప్రాంతం మరోసారి కార్మికుల సమస్యలపై గళమెత్తిందని చందర్ పేర్కొన్నారు. కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగినా, ఏ సమస్య ఎదురైనా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు రాజకీయాలకు అతీతంగా పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

వీధివీధినా పండుగ కళా..

- ఆలయాల్లో భక్తుల సందడి

మంచిర్యాల, అక్టోబరు 15 (సింగిడి): అమ్మవారి నామస్మరణ.. ఆలయాల్లో మంగళవాయిద్యాలు.. ప్రత్యేక పూజలు.. దీపాల వెలుగులు.. ఎటుచూసినా ఆధ్యాత్మిక సందడి! శరన్నవరాత్రి ఉత్సవాలతో మంచిర్యాల జిల్లా భక్తిభావంతో పులకిస్తోంది. పట్టణాలు, పల్లెల్లోని ఆలయాలు అమ్మవారి పూజలతో కళకళలాడుతున్నాయి. దుర్గామాతను దర్శించుకునేందుకు భక్తులు కుటుంబ సమేతంగా తరలివస్తుండగా.. పూజలు, హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంది. శరన్నవరాత్రులు కేవలం ఆధ్యాత్మిక వేడుకలే కాదు.. మన సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ బంధాలకు ప్రతీకలు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో పూజిస్తూ భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, చండీ హోమాలు భక్తులను ఆధ్యాత్మిక అనుభూతిలో ముంచెత్తుతున్నాయి. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారుతున్నాయి. ఉరుకుల పరుగుల జీవితంలో తీరికలేకుండా గడిపే ప్రజలు పండుగ వేళ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలకు చేరుకుంటున్నారు. పిల్లలకు సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేస్తూ.. పెద్దల ఆశీస్సులు తీసుకుంటూ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగస్వాములవుతున్నారు. భక్తుల రాకతో ఆలయాల వద్ద సందడి నెలకొనగా.. పూలు, పూజా సామగ్రి విక్రయాలు కూడా ఊపందుకుంటున్నాయి. ఉత్సవాలు స్థానిక వ్యాపారులకు కొంత ఉపాధిని కల్పిస్తున్నాయి. నవరాత్రి వేడుకలు భక్తులను ఒక్కచోట చేర్చి సామాజిక ఐక్యతను చాటుతున్నాయి.



వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర కీలకం

ఆధునిక సాగు పద్ధతులతో ఆదాయం పెంచుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి బి. ఛత్రునాయక్



జమ్మికుంట, అక్టోబర్ 15 (సింగిడి): గ్రామ నవ నిర్మాణ సమితి (జీఎన్ఎన్ఎస్) ఆధ్వర్యంలోని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి బి. ఛత్రు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల పెంపుతో పాటు కుటుంబాల ఆర్థిక అభివృద్ధిలో మహిళా రైతుల పాత్ర కీలకమని అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, రానున్న రబీ సీజన్‌లో సాగు చేయాల్సిన పంటలపై మహిళా రైతులకు సూచనలు చేశారు. కేంద్రంలోని శాస్త్రవేత్తలు వివిధ వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట, వీణవంక, హుజూరాబాద్ మండలాలకు చెందిన మహిళా రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు కలిపి 116 మంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



సిద్దిపేట, అక్టోబర్, 15 (సింగిడి): తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గునుగు పువ్వు, తంగేడు పువ్వు, చామంతి, బంతి తదితర రంగురంగుల పూలతో మున్సిపల్ మహిళా అధికారులు, సిబ్బంది స్వయంగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. అనంతరం కార్యాలయంలో బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ పద్ధతిలో ఆటలతో సందడి చేశారు. అక్కడి నుంచి కోమటి చెరువుకు చేరుకొని బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ. ప్రేరణ పాండ, వార్డు ఆఫీసర్లు, మెప్మా అధికారులు, మున్సిపల్ మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో కరువు విలయతాండవం

ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు..

ప్రభుత్వ వైఫల్యమే కారణం

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ విమర్శలు



జమ్మికుంట, అక్టోబర్ 15 (సింగిడి): రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులకు ప్రకృతి వైపరీత్యాలు మాత్రమే కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందుచూపు లేమి కూడా కారణమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ విమర్శించారు. గురువారం హుజూరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వందలాది క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నా, ఆ నీటిని సద్వినియోగం చేసుకునే ప్రణాళిక ప్రభుత్వానికి లేకపోవడం దురదృష్టకరమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సాగు, తాగునీటి సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులకు విద్యుత్ కష్టాలు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించామని బండ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్ హెచ్చుతగ్గులతో వ్యవసాయ పంపుసెట్లు దెబ్బతిని నష్టపోతున్నారని అన్నారు. గృహ వినియోగదారులు, వ్యాపారులు సైతం విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యుత్ సరఫరాను మెరుగుపరచడంతో పాటు సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించకుండా ఢిల్లీ పర్యటనలకే పరిమితమైతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, ఇరుమళ్ల సురేందర్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, కటుకూరి మల్లారెడ్డి, వర్ధినేని రవీందర్‌రావు, తాళ్లపల్లి శ్రీనివాస్, గఫార్, ధనవర్ధరాజు, ఆర్కేరమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కూష్మాండి అవతారంలో శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవి



హన్మకొండ, అక్టోబర్ 15(సింగిడి): హనుమకొండలోని శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవి దుర్గామాత నాల్గవ స్వరూపం అయిన కూష్మాండ అవతారంలో అలంకరించారు. సర్వమండలాం తర్వర్తిని రవి మండలంలో నివశించే శక్తి సామర్థ్యాలు ఈ అమ్మవారికే ఉన్నాయి. అమ్మవారికి ఎనిమిది భుజాలతో తన ఏడు చేతుల్లోనూ కమండలం, ధనుస్సు, బాణం, కమలం, అమృతకలశం, చక్రం, గద ధరిస్తుంది. ఎనిమిదవ చేతిలో సర్వసిద్ధులనూ, నిధులనూ ప్రసాదించే జపమాలను ధరిస్తుంది. అమ్మవారు సింహవాహనం అధిష్టిస్తుంది. సంస్కృతంలో కూష్మాండం అంటే గుమ్మడికాయ. ఈమెకు గుమ్మడికాయ అంటే ఎంతో ఇష్టం. ఈ దేవిని ఉపాసిస్తే మనసు అనాహతచక్రంలో స్థిరంగా ఉంటుంది. ఉపాసకులకు ఆయురారోగ్యాలను ప్రసాదించటమేగాక, వారి కష్టాలను కూడా పోగొడుతుంది.

మహబూబ్‌నగర్, నల్లగొండ

మధ్యనీటి పంచాయితీకి తెరదించాలి

నల్లగొండ,అక్టోబర్ 15 (సింగిడి): తెలంగా ణలో సాగునీటి ప్రాజెక్టుల చుట్టూ రాజకీయ వేడి రాజుకుం టోంది. మహబూబ్‌నగర్, న ల్గొం డ జిల్లాల మధ్య జల వివాదం ఎందుకు సృష్టిస్తున్నారని తెలం గాణ శాసన మండలి చైర్మన్ గు త్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం నల్లగొండ క్యాంపు కార్యాలయంలో మీడి యా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలను ప్రస్తా వించారు. ఎదుళ్ల రిజర్వాయర్ నీటి కేటాయింపులపై అనవసర వివాదాలకు తావివ్వకుండా, రెండు జిల్లాల రైతుల ప్రయోజనాల ను దృష్టిలో ఉంచుకుని సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు చెందిన మంత్రులు, ఎమ్మె ల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి నీటి పంపకాలపై స్పష్టత ఇవ్వా లని కోరారు. ఎదుళ్ల రిజ ర్వాయర్ నుంచి రోజుకు 1.5 టీ ఎంసీల నీటిని పాలమూరు రం గారెడ్డి ప్రాజెక్టుకు, 0.5 టీఎంసీల నీటిని డిండి ఎత్తిపోతల పథకాని కి కేటాయించే అంశానికి మంత్రివ ర్గం ఆమోదం తెలిపిన విషయా న్ని ఆయన ప్రస్తావించారు. ఈ నే పథ్యంలో మళ్లీ వివాదాలు సృ ష్టించడం వల్ల రెండు ప్రాంతాల ప్ర జల్లో అనవసర అపోహలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. నార్లాపూర్ నుంచి నీటిని త రలించే ప్రతిపాదనలో అదనపు వ్యయం, ఎక్కువ సమయం పట్టే అంశాలను పరిగణనలోకి తీసు కోవాలని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన, నీటి తరలింపు విషయంలో సాం కేతిక అంశాలు, ఆర్థిక భారం కీల కమని స్పష్టం చేశారు. ఇంజనీర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవ హరిస్తూ వాస్తవ పరిస్థితుల ఆ ధారంగా నిర్ణయాలు తీసుకో వా లని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరి స్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు అ ప్రమత్తంగా ఉండాలని గుత్తా సూ చించారు. జలాశయాల్లో నీటి ని ల్వలు తగ్గుతున్న నేపథ్యంలో జ లవిద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.



కీళ్ళ మధ్య జిగురు ఉత్పత్తి చేసి మోకాళ్ల నొప్పి తగ్గించే సహజ చికిత్స..

రోజూ చేస్తే లేచి పరుగులు పెట్టాల్సిందే

ప్రస్తుత రోజుల్లో, మోకాళ్ళ నొప్పులు కేవలం వృద్ధులకే కాకుండా 30-40 ఏళ్ల వారికీ సాధారణమయ్యాయి. అయితే ఈ సమస్యకు ఆపరేషన్ అవసరం లేకుండా సహజసిద్ధమైన పద్ధతులు, ఆధునిక చికిత్సల ద్వారా చెక్ పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

అమెరికాలో జరిగిన పరిశోధనల ప్రకారం, లో ఇంటెన్సిటీ పల్స్ అల్ట్రాసౌండ్ (ూ ఖూ) చికిత్స మోకాళ్ళ నొప్పులు తీవ్రం కాకుండా నివారిస్తుందని, ముఖ్యంగా గ్రేడ్ 1, 2 దశల్లో ఉన్నప్పుడు వాపు, నొప్పిని గణనీయంగా తగ్గిస్తుందని రుజువైంది. అలాగే కొన్ని సహజ పద్ధతుల ద్వారా కూడా సమస్యను తగ్గించుకోవచ్చు.

సహజ పద్ధతిలో మోకాళ్ల నొప్పులు తగ్గించుకోవడం ఎలా?

బరువు నియంత్రణ: మోకాళ్ళపై భారాన్ని తగ్గించడానికి అధిక బరువును తగ్గించడం చాలా ముఖ్యం.
వ్యాయామం: కీళ్ళకు సరైన జిగురు ఉత్పత్తి అయ్యేలా క్రమం తప్పకుండా తేలికపాటి వ్యాయామాలు చేయడం అవసరం.
విశ్రాంతి: నొప్పి, వాపు వచ్చినప్పుడు తగిన విశ్రాంతి తీసుకోవడం వల్ల వీ2 కణాలు దెబ్బతిన్న కణజాలాన్ని మరమ్మత్తు చేయడానికి అవకాశం లభిస్తుంది.
ఇంటి చిట్కాలు: నువ్వుల నూనెలో కర్పూరం కలిపి నొప్పి ఉన్నచోట రాసి, కాపడం పెట్టుకోవడం వల్ల చాలామందికి ఉపశమనం లభిస్తుంది. అలాగే మునగ గింజల పెయిన్ రిలీఫ్ ఆయిల్‌ను ఉపయోగించడం ద్వారా కూడా అనేకమంది సానుకూల ఫలితాలను పొందారు.

మోకాళ్ళ నొప్పుల ఆపరేషన్లకు వెళ్లకుండా ఉండాలంటే, గ్రేడ్ 1 లేదా గ్రేడ్ 2 దశల్లో ఉన్నప్పుడే ఈ ూ ఖూ చికిత్సను సహజ పద్ధతులను అనుసరించడం తో పాటు. ఫిజియోథెరపీ సెంటర్లలో లో ఇంటెన్సిటీ పల్స్ అల్ట్రాసౌండ్ చికిత్స గురించి అడిగి తెలుసుకోవడం ద్వారా మోకాళ్ళ నొప్పుల నుండి శాశ్వత ఉపశమనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే కీళ్లలో జిగురు ఉత్పత్తి చేసే వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయాలి.

ఒంట్లో వేడిని తరిమికొట్టే సగ్గుబియ్యం లడ్డూలు.. ఇంట్లోనే ఇలా చేసేయండి



ముందుగా ఒక కప్పు సన్న సగ్గుబియ్యం తీసుకొని, వాటిని కనీసం ఐదు నుంచి ఆరు గంటల పాటు నానబెట్టాలి. మామూలు సగ్గుబియ్యం వాడినా లడ్డూలు వస్తాయి, కానీ నైలాన్ సగ్గుబియ్యం వాడటం వల్ల నాణ్యత మెరుగుపడుతుంది. దనానిన తర్వాత, సగ్గుబియ్యాన్ని జాలి గరిటెలోకి వేసి, నీరంతా పూర్తిగా పోయే వరకు వడకట్టి పక్కన పెట్టుకోవాలి. ఒక కడాయిని స్టవ్ మీద పెట్టి, అందులో కొద్దిగా నెయ్యి వేయాలి. నెయ్యి వేడెక్కిన తర్వాత, ముక్కలుగా తరిగిన బాదం పప్పులను వేసి, సన్నని మంటపై బంగారు రంగు వచ్చేవరకు మరియు క్రిస్పీగా మారేవరకు వేయించాలి. బాదం పప్పులు లడ్డూలకు మంచి రుచిని అందిస్తాయి. వేగిన బాదం పప్పులను ఒక ప్లేట్‌లోకి తీసుకొని పక్కన పెట్టుకోవాలి.
అదే కడాయిలో, మనం వడకట్టి పెట్టుకున్న సగ్గుబియ్యాన్ని వేయాలి. స్టవ్‌ను తప్పనిసరిగా సిమ్ లో ఉంచి, సగ్గుబియ్యాన్ని నిరంతరం కలుపుతూ వేయించాలి. ఈ ప్రక్రియలో ఎటువంటి నీటిని కలపకూడదు. సన్నని మంటపై వేయించడం వల్ల సగ్గుబియ్యం అడుగంటకుండా.. మారి మెత్తబడతాయి. ఈ దశలో సగ్గుబియ్యం చాలా త్వరగా ఉడికిపోతాయి.
సగ్గుబియ్యం పూర్తిగా మెత్తబడి.. మారిన తర్వాత, రుచి కోసం కొద్దిగా యాలకుల పొడిని కలపాలి. అలాగే, రంగు కోసం చిటికెడు లెమన్ ఎల్లో ఫుడ్ కలర్ కలపాలి. రంగుని సగ్గుబియ్యంలో బాగా కలిసేలా చూసుకోవాలి. ఇప్పుడు అదే కడాయిలో పంచదారను కలపాలి. ఒక కప్పు సగ్గుబియ్యానికి అర కప్పు పంచదార సరైన కొలత. తీపి ఎక్కువగా కావాలనుకుంటే, ముప్పావు కప్పు వరకు పంచదారను వాడవచ్చు. పంచదార వేసిన తర్వాత, సన్నని మంటపై పంచదార పూర్తిగా కరిగి, పాకం లాగా దగ్గరపడే వరకు కలుపుతూ ఉండాలి. ఇది లడ్డూలు కట్టడానికి సరిపోయేలా రావాలి. ఉండపాకం నిలకడ వస్తే సరిపోతుంది.
మిశ్రమం దగ్గరపడి, లడ్డూ కట్టే నిలకడకు వచ్చిన తర్వాత, వేయించి పెట్టుకున్న బాదం పప్పులను కలపాలి. మీరు కావాలంటే జీడిపప్పు, కిస్‌మిస్ వంటి ఇతర డ్రై ఫ్రూట్స్‌ను కూడా కలుపుకోవచ్చు. డ్రై ఫ్రూట్స్‌ను కలిపిన తర్వాత, స్టవ్ కట్టేసి, మిశ్రమాన్ని కొద్దిగా చల్లారనివ్వాలి. మిశ్రమం కొద్దిగా వెచ్చగా ఉన్నప్పుడు, చేతికి కొద్దిగా నెయ్యి రాసుకొని, చిన్న చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. లడ్డూలు కొద్దిగా మెత్తగా అనిపించినా, పూర్తిగా చల్లారిన తర్వాత గట్టిపడి, మంచి ఆకృతిని పొందుతాయి. ఈ విధంగా రుచికరంగా సగ్గుబియ్యం లడ్డూలను ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు.

జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవో డేట్స్ రిలీజ్..

ఆసక్తికర విషయాలు పంచుకున్న ఇషా అంబానీ



దేశీయ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలవనున్న జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవో, కేవలం పెట్టుబడుల సమీకరణ మాత్రమే కాదని, భారతదేశ డిజిటల్ పరివర్తనలో సామాన్య ప్రజలను నేరుగా భాగస్వాములను చేసే సరికొత్త ప్రయాణమని ఇషా అంబానీ స్పష్టం చేశారు.

జియో ప్లాట్‌ఫామ్స్ తన తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఖూ) కోసం రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (=ూ) దాఖలు చేసిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె సంస్థ ప్రస్థానం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

ఆకాష్, నేను అమెరికాలో చదువుకుంటున్న రోజుల్లో సెలవుల కోసం ముంబైలోని ఇంటికి వచ్చాం. ఆ సమయంలో నేను ఒక కాలేజ్ అసైన్‌మెంట్‌ను ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయడానికి ప్రయత్నిస్తే, ఇంటర్నెట్ సరిగ్గా లేకపోవడంతో సబ్మిట్ చేయలేకపోయాను. పశ్చిమ దేశాల్లో లభించే అత్యుత్తమ ఇంటర్నెట్ కనెక్టివిటీ మన భారతదేశంలో ఎందుకు లభించకూడదు? అనే ప్రశ్న ఆ క్షణంలో మా ఇద్దరిలో తలెత్తింది అని ఇషా అంబానీ గుర్తు చేసుకున్నారు. భారతీయ వినియోగదారుల కనెక్టివిటీ అవసరాలను తీర్చేందుకు ఒక డిజిటల్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేయడమే సరైన పరిష్కారమని ఆకాష్ అంబానీ బలంగా నమ్మారని ఆమె పేర్కొన్నారు. ఆ విధంగా, కాలేజ్ అసైన్‌మెంట్ సబ్మిట్ చేయడంలో ఎదురైన చిన్న సాంకేతిక అంతరాయమే దేశంలో టెలికాం విప్లవానికి నాంది పలికి, రిలయన్స్ జియో ఏర్పాటుకు బలమైన పునాది వేసిందని ఆమె వెల్లడించారు. ఈ ఆలోచనల ఫలితంగానే సెప్టెంబర్ 2016లో రిలయన్స్ జియో వాణిజ్య సేవలను ప్రారంభించింది. ఉచిత వాయిస్ కాల్స్, అత్యంత చౌకైన డేటా సేవలతో భారత టెలికాం మార్కెట్‌లోకి అడుగుపెట్టిన జియో, దేశవ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ వినియోగాన్ని అనూహ్య స్థాయికి చేర్చింది.

త్వరలో మార్కెట్లోకి జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవో:
దాదాపు దశాబ్దం తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్ పబ్లిక్ మార్కెట్లలో లిస్టింగ్‌కు సిద్ధమైంది. ఒక్కో షేరు ధర శ్రేణి రూ. 1,065 నుంచి రూ. 1,119గా నిర్ణయించారు. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ అక్టోబర్ 19న ప్రారంభం కానుండగా, సాధారణ ఇన్వెస్టర్లకు అక్టోబర్ 21న అందుబాటులోకి వచ్చి, అక్టోబర్ 23న ముగియనుంది. సుమారు 27 కోట్ల సరికొత్త ఈక్విటీ షేర్లను జారీ చేయడం ద్వారా దాదాపు రూ. 30,213 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

సమీకరించిన నిధులలో కొంత భాగాన్ని అనుబంధ సంస్థ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ రుణాల చెల్లింపునకు, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు. ఈ ఐపీవో ప్రణాళికను రిలయన్స్ తమ 2025 ఏజీఎంలో ప్రకటించగా, జూన్ 19, 2026న ముసాయిదా పత్రాలను సమర్పించింది. అనంతరం ఆగస్టు 28న మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి తుది అనుమతి పొందింది.
రిలయన్స్ అనుసరించే 3 వ్యాపార సూత్రాలు:
వ్యాపార విస్తరణలో రిలయన్స్ గ్రూప్ అనుసరించే మూడు ప్రాథమిక సూత్రాలను ఈ సందర్భంగా ఇషా అంబానీ వివరించారు. దీర్ఘకాలిక ప్రణాళిక: స్వల్పకాలిక ప్రయోజనాల కంటే దశాబ్దాల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం. భారీ స్థాయి: సంబంధిత పరిశ్రమ ముఖచిత్రాన్నే మార్చగల భారీ స్థాయి కార్యాచరణను రూపొందించడం. కచ్చితమైన అమలు: రూపొందించుకున్న ప్రణాళికలను ఎక్కడా లోపాలు లేకుండా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం.

వేల టన్నుల బోగీలను ఒక్క ఇంజిన్ ఎలా లాగుతుంది?.. దీని వెనకున్న అసలు రహస్యం ఇదే..



సాధారణంగా బోగీల బరును ట్రైనే మోస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ ట్రైన్‌లోని పదుల సంఖ్యలోని బోగీల బరువు మొత్తాన్ని పట్టాలే మోస్తాయి. లోకోమోటివ్ చేసే పనేమిటంటే గాలి నిరోధకత, రోలింగ్ రెసిస్టెన్స్‌ను అధిగమిస్తూ బోగీలను ముందుకు లాగడమే.
ట్రైన్‌కు ఉండే స్టీల్ చక్రాలు స్టీల్ పట్టాలపై నడవడం వల్ల ఘర్షణ, శక్తి నష్టం చాలా తక్కువగా ఉంటాయి. ఇంజన్ బరువు చక్రాలను బలంగా నొక్కి పట్టాలపై తిరుగులేని గ్రిప్‌ను అందిస్తుంది.
మనకు ట్రైన్‌లలో డీజిల్, ఎలక్ట్రిక్ ఇంజన్ల పవర్ హౌస్ రెండు ఉంటాయి. డీజిల్ ఇంజిన్‌లో సిలిండర్ల ద్వారా ఉత్పన్నమయ్యే మెకానికల్ శక్తిని ట్రాక్షన్ ఆల్టర్నేటర్ విద్యుత్‌గా మార్చి మోటార్లకు అందిస్తాయి. కానీ ఎలక్ట్రిక్ ఇంజిన్‌కు ఈ ఇంధన ట్యాంకులు ఉండవు. పైకప్పుపై ఉండే ప్యాంటోగ్రాఫ్ ద్వారా ఓవర్‌హెడ్ విద్యుత్ తీగల నుంచి కరెంట్‌ను సేకరించి, పవర్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ ద్వారా నియంత్రించి చక్రాల మోటార్లకు అందిస్తుంది.

లోకోమోటివ్‌లో మోటార్ ఒకే కాకుండా ప్రతి రెండు చక్రాల వద్ద విడివిడిగా ట్రాక్షన్ మోటార్లు ఉంటాయి. పవర్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ వీటికి కావాల్సినంత మాత్రమే విద్యుత్‌ను అందిస్తుంది. మోటార్లకు ఉండే చిన్న గేర్లు యాక్సిల్‌కు ఉన్న పెద్ద గేర్లను శక్తివంతంగా తిప్పడం ద్వారా చక్రాలు వేగంగా కదిలి ట్రైన్ ముందు వెళ్తోంది. .
రైలుకు ఇతర వాహనాల్లా స్టీరింగ్ ఉండదు. చక్రాలు కోన్ ఆకారంలో టేపర్ చేయబడి లోపలి వైపు వెడల్పుగా, బయటి వైపు సన్నగా ఉంటాయి. టర్నింగ్ వద్ద చక్రాల అమరిక వల్ల బయటి చక్రం ఎక్కువ దూరం, లోపలి చక్రం తక్కువ దూరం కవర్ చేస్తూ రైలు సులభంగా మళ్లేలా సహకరిస్తాయి. పట్టాలపై గ్రీజ్ లేదా దుమ్ము వల్ల గ్రిప్ తగ్గితే చక్రాల వద్ద పైపుల ద్వారా ఇసుకను చల్లి ట్రాక్షన్‌ను పెంచుతారు.
రైలు బోగీలన్నింటినీ కలిపే బ్రేక్ పైపులోని గాలి పీడనాన్ని తగ్గించడం ద్వారా ఎయిర్ బ్రేకులు పడుతాయి. కొండ ప్రాంతాలు, సుదీర్ఘ ప్రయాణాల్లో బ్రేక్ ప్యాడ్లు అరిగిపోకుండా ఉండేందుకు మోటార్లను రివర్స్‌లో తిప్పి రీజెనరేటివ్ బ్రేకింగ్ వాడుతారు. ఈ సమయంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఎలక్ట్రిక్ రైళ్లు తిరిగి ఓవర్‌హెడ్ లైన్లలోకి పంపుతాయి, డీజిల్ రైళ్లు వేడి రూపంలో బయటకు విడుదల చేస్తాయి.
ట్రైన్ నడితే లోకోపైలట్ అజాగ్రత్తగా ఉన్నా, రెడ్ సిగ్నల్‌ను చూడపోయినా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ట్రైన్‌లలో ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్‌ను వాడుతారు. ఇది రైలు వేగాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రమాదం పొంచి ఉన్నప్పుడు క్యాబిన్‌లో వార్నింగ్ ఇస్తుంది. ఒకవేళ డ్రైవర్ ఈ వార్నింగ్‌ను గమనించకపోతే.. ఈ సిస్టమ్ ఆటోమేటిక్‌గా బ్రేకులు వేసి ట్రైన్‌ను సేఫ్‌గా ఆపేస్తుంది

స్టాక్ మార్కెట్
Stock Market

కేంద్ర వైఫల్యం, నాగా శాంతికి ముప్పు!

ఈశాన్యంలో మళ్లీ తిరుగుబాటు అగ్గి రాజేసే ప్రమాదం!?

భారతదేశ ఈశాన్య ప్రాంతంలో సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోకుండా అపరిష్కృతంగా ఉన్న నాగా రాజకీయ సమస్య నేడు అత్యంత ప్రమాదకరమైన, తీవ్రమైన సందిగ్ధంలో పడిపోయింది. దశాబ్దాల తరబడి కొనసాగిన రక్తపాతానికి, అశాంతికి స్వస్తి పలికి ఈ ప్రాంతంలో శాశ్వత శాంతిని స్థాపించాలనే సదుద్దేశంతో 2015 ఆగస్టు 3న కేంద్ర ప్రభుత్వం, నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలిమ్ (ఎన్ ఎస్ సి ఎన్- ఐ ఎం) మధ్య ఒక చారిత్రాత్మకమైన చట్రపు ఒప్పందం కుదిరింది. అయితే, ఈ చట్రపు ఒప్పందం కుదిరి దశాబ్దం గడిచినా కూడా, అది నేడు సార్వభౌమాధికారం, ప్రత్యేక జెండా, రాజ్యాంగం, పెరుగుతున్న నమ్మకలేమి వంటి అంశాలపై ఏర్పడిన తీవ్రమైన విభేదాలకు బందీ అయిపోయింది. (ఎన్ ఎస్ సి ఎన్ -ఐ ఎం)సంస్థ మళ్లీ తిరుగుబాటును పునరుద్ధరిస్తామని బహిరంగంగా హెచ్చరిస్తున్న నేపథ్యంలో, శాంతి కోసం మిగిలి ఉన్న సమయం ముగిసిపోక ముందే ఒక స్థిరమైన, గౌరవప్రదమైన రాజకీయ పరిష్కారాన్ని కనుగొనే దిశగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే బలమైన చర్యలు తీసుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది.
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే కుదిరిన ఈ చట్రపు ఒప్పందంపై అప్పట్లో ఈశాన్య భారత్‌తో పాటు దేశవ్యాప్తంగా భారీ అంచనాలు వెలువడ్డాయి. 'అన్ని తిరుగుబాట్లకు తల్లి' లాంటి ఈ సంక్లిష్ట సమస్యను అంతం చేయడం అంత తేలికైన విషయం కాదని, అయినప్పటికీ 'సార్వభౌమాధికారాన్ని పంచుకోవడం' వంటి ఉన్నతమైన రాజ్యాంగ అంశాల ద్వారా దీనిని సాధించగలమని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, అప్పటి ప్రధాన మధ్యవర్తి, ఐబీ డైరెక్టర్ ఆర్.ఎన్. రవి గట్టి హామీ ఇచ్చారు. కానీ ఆచరణలో మాత్రం పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయి. 2014 నుండి 2021 వరకు ముయివా, ఆయన బృందంతో సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఆర్.ఎన్. రవి ఎటువంటి స్పష్టమైన పురోగతిని సాధించలేకపోయారు. ఆ తర్వాత ఆయన నాగాలాండ్ గవర్నర్ పదవి నుండి తమిళనాడుకు బదిలీ అయ్యారు. రవి నుండి బాధ్యతలు స్వీకరించిన ఐబీ స్పెషల్ సెక్రటరీ ఏకే మిశ్రాను ఉద్దేశించి, రవి సమర్పించిన ప్రభుత్వ సామర్థ్యాల రికార్డు ఏదీ అందుబాటులో లేదని ప్రజల ముందే వెల్లడించడం కేంద్ర ప్రభుత్వ విధానాలలోని తీవ్రమైన డొల్లతనాన్ని, సమన్వయ లోపాన్ని బయటపెట్టింది. 2024 నవంబర్‌లో మిశ్రా పదవీ విరమణ పొంది మధ్యవర్తి స్థాయి నుండి కేవలం ఒక ప్రతినిధి స్థాయికి తగ్గించబడ్డారు. శాంతి చర్చల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు 2022 నుండి 2025 మధ్య ముయివా రహస్య సమావేశాలు జరిపినప్పటికీ, మిశ్రాను ఈశాన్య రాష్ట్రాలకు సలహాదారుగా మార్చి దారి మళ్లించడం పరిస్థితిని మరింత దిగజార్చింది. ఈ పరిణామాలతో తీవ్ర నిరాశకు గురైన ముయివా నాగా చరిత్రలోనే మొదటిసారిగా మూడో పక్షం జోక్యాన్ని కోరాల్సిన దుస్థితి తలెత్తింది.
నాగా ఉద్యమ చరిత్రను ఒకసారి పరిశీలిస్తే, 1955లో నాగాలు తిరుగుబాటును ప్రకటించిన నాటి నుండి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సైతం నాగా ప్రజల హృదయాలను గెలవాలని సూచించారు తప్ప కేవలం బలప్రయోగాన్ని మాత్రమే నమ్ముకోలేదు. అయితే కాలక్రమేణా మారుతూ వచ్చిన కేంద్ర ప్రభుత్వాల విధానాలు సమస్యను మరింత సంక్లిష్టం చేశాయి. 2002లో వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో నాగా సార్వభౌమాధికారాన్ని గుర్తించిన అమ్ఫర్డామ్ సంయుక్త ప్రకటనను ముయివా ఇప్పటికీ గుర్తు చేస్తూనే ఉంటారు. కానీ 2017లో ఏడు నాగా గ్రూప్‌లతో రవి కుదుర్చుకున్న ఒప్పందం ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని పూర్తిగా నీరుగార్చే వ్యూహమని, ఇది తమను మానసికంగా మరియు రాజకీయంగా విభజించడానికి కేంద్ర ప్రభుత్వం ఆడిన నాటకమని(ఎన్ ఎస్ సి ఎన్- ఐ ఎం) తీవ్రంగా వ్యతిరేకించింది. మణిపూర్‌లోని సోమ్‌దాల్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన 92 ఏళ్ల వృద్ధుడు, అనారోగ్యంతో ఉన్నప్పటికీ ఎంతో పట్టుదలగా ఉన్న ముయివా, యాభై ఐదు సంవత్సరాల పోరాటం తర్వాత కూడా రిక్తహస్తాలతో తమ ప్రాంతానికి తిరిగి రావాల్సి వచ్చిందని ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్.ఎన్. రవి కాలం నాటి నుండి ఇప్పటి వరకు నాగా ప్రజల రాజకీయ, పరిపాలనాపరమైన స్వయంప్రతిపత్తిని పరిష్కరించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైంది. రవి నాగా డిమాండ్లను తొందరపాటుతో అధిగమించడానికి ప్రయత్నించి, రాజ్యాంగపరమైన ఉమ్మడి సార్వభౌమాధికార సమస్యను పరిష్కరించడంలో విఫలమై తీవ్రమైన నమ్మకలేమిని సృష్టించారు.

కేవలం సైనిక చర్య ద్వారా లేదా భద్రతా బలగాల ప్రయోగం ద్వారా ఈ సంక్లిష్ట సమస్యను పరిష్కరించడం ఎప్పటికీ సాధ్యం కాదు, పైగా శాంతి స్థాపనకు మిగిలి ఉన్న సమయం చాలా వేగంగా ముగిసిపోతోంది. నాగా ప్రజల సుదీర్ఘ రాజకీయ ఆకాంక్షలను, సార్వభౌమాధికారాన్ని, ప్రత్యేక జెండా, రాజ్యాంగ డిమాండ్లను గౌరవిస్తూ రాజ్యాంగపరమైన మినహాయింపులతో కూడిన సమగ్ర రాజీ పరిష్కారానికి కేంద్రం శ్రీకారం చుట్టాలి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా రంగంలోకి దిగి ఒక శాశ్వతమైన రాజకీయ చొరవను తీసుకోకపోతే, ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల కిందట చల్లారిన తిరుగుబాటు జ్వాలలు మళ్లీ చెలరేగి తీవ్ర రక్తపాతానికి దారితీసే ప్రమాదం ఉంది.ద

వెంక గారి భూమయ్యద
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం 16-10-2026

పల్లెకో ప్రతినిధి కార్యక్రమానికి శ్రీకారం

తొలి కమిటీ ఏర్పాటు చేసిన కోడిప్యాక సాయిరాంకు ప్రశంసా పత్రం



బిక్కనూర్ (సింగిడి): సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 'పల్లెకో ప్రతినిధి' కార్యక్రమంలో భాగంగా తొలి కమిటీని ఏర్పాటు చేసిన సంస్థ రాష్ట్ర ఉపాధ్య క్షులు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కోడిప్యాక సాయిరాంను సంస్థ జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్ అభినం దించారు. సంస్థ లక్ష్యాలను క్షేత్రస్థాయి లోకి తీసుకెళ్లేందుకు ఆయన చేసిన కృషిని ప్రశంసిస్తూ సంస్థ తరఫున ప్రశంసా పత్రం అందజే స్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటుకు ఈ తొలి అడుగు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, చట్టం ద్వారా ప్రజలకు అందాల్సిన హక్కులు, సేవలపై అవగాహన కల్పించేందుకు 'పల్లెకో ప్రతినిధి' కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. కోడిప్యాక సాయిరాం స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ఏర్పాటును విస్తరించి, సంస్థ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డా. చంటి ముదిరాజ్ పిలుపునిచ్చారు.

దసరా వేడుకలకు పోలీసుల సూచనలు

శాంతిభద్రతల పరిరక్షణకు సర్పంచులు సహకరించాలి



నల్లబెల్లి(సింగిడి): దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామస్థులకు అవగాహన కల్పించాలని సీఐ శంకర్ రావు,ఎస్సై సాయి ప్రసన్నకుమార్ సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సర్పంచులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం 4 గంటలకు నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని సర్పం చులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమా వేశంలో గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, దసరా ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అవాంఛనీ య సంఘటనల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించనున్నారు. మండలంలోని సర్పంచులందరూ సమావేశానికి హాజరై, ప్రజలు పండుగను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకునేలా పోలీసు శాఖకు సహకరించాలని సీఐ, ఎస్సై విజ్ఞప్తి చేశారు.

ఘనంగా పంచశీల పతాక ఆవిష్కరణ



చింతలమానేపల్లి, (సింగిడి): మండల కేంద్ర ములో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించిన చారిత్రక రోజును పురస్కరించుకుని బుధవారం చింతలమా నేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం నాయకులు పంచశీల పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. 1956 అక్టోబర్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌తో పాటు లక్షలాది మంది బౌద్ధమతాన్ని స్వీకరించిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు, బౌద్ధ మత బోధనలు, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయం వంటి విలువలను స్మరించుకున్నారు. సమాజంలో కులవివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వ భావనతో జీవించాలని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగ పోటీలలో తాటిపల్లి విద్యార్థినిలకు కాంస్య పథకం



మల్యాల, (సింగిడి): రాష్ట్రస్థాయి యోగ పోటీలలో తాటిపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినిలు కాం స్య పథకం సాధించారు. ఈనెల 11 నుండి 13వ తేదీ వరకు సిద్దిపేట లో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాలల యోగ పోటీల్లో భాగంగా అండర్ 17 బాలికల విభాగంలో ఆర్టిస్టిక్ పెయిర్ కేటగిరి లో 10 వ తరగతి చదువుతు న్న కమలిని, గీతికలు సత్తా చాటారని ప్రిన్సిపాల్ మానస ,పీఈటి మధులిక తెలిపారు. విద్యార్థినిలను ఉపాధ్యా యులు, గ్రామస్తులు, అభినందిం చారు.

విద్యుత్ కోతలపై కన్నెర్ర చేసిన రైతన్నలు..

ఆర్మూర్,(సింగిడి): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ, బీజేపీ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు శేషగిరి లింగం ఆధ్వర్యంలో, రైతులకు నాణ్యత కూడిన కరెంటు సరఫరా చేయాలని , పంట పొలాలను కాపాడాలని రైతులతో,బీజేపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి కెనాల్ బ్రిడ్జిలపై బుధవారం రోజున రాస్తారోకో నిర్వహించారు.ఇట్టి రాస్తారోకో సందర్భంగా రైతులు, బిజెపి నాయకులు లోవోల్టేజ్ సమస్యతో మోటార్లు కలి పోతున్నాయని, కరెంటు సరిగ్గా రావడంలేదని, ఎప్పుడొస్తుందో, ఎప్పుడు వెళ్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, రైతులు, బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు, విద్యుత్ అధికారులకు విన్నవించిన అదే పరిస్థితి నేను ఉందని దీంతో చేసేదేం లేక బుధవారం రోజున ఆర్మూర్ పట్టణంలో గల కెనాల్ బ్రిడ్జిపై రాస్తారోకో చేయాల్సిన పరిస్థితి అధికారులు కల్పించడం జరిగిందని వారు అన్నారు. మొన్నటి వరకు యూరియా లేక బాధపడ్డామని, ఇప్పుడు కరెంటు లేక బాధపడుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల నడ్డి



రైతన్నలకు మద్దతుగా బిజెపి నాయకులు రాస్తారోకో...
విద్యుత్ అధికారులు పోలీసులు హామీతో రాస్తారోకో విరమణ...

విరుస్తుందని రైతులు, బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాస్తరోకో చేస్తున్న విషయం తెలుసుకున్నపోలీస్ అధికారులు,విద్యుత్ అధికారులు వెంటనే అక్కడికి విచ్చేసి లో వోల్టేజ్ లేకుండా చూస్తామని మీ పంటలు పూర్తిగా చేతికొచ్చే వరకు విద్యుత్ సరఫరా నిరంతరం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీంతో రైతులు, బిజెపి నాయకులు రాస్తారోకో విరమించారు. ఒకవేళ కరెంటు ఇదే పరిస్థితి కొనసాగితే జిల్లా వ్యాప్తంగా రైతులను ఏకం చేసి ఎక్కడికక్కడ రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు రాష్ట్ర నాయకులు కలిగోట గంగాధర్, నూతుల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు సీనియర్ యామాద్రి భాస్కర్, పోల్కం వేణు,చిట్టి బాజన్న, బిజెపి కౌన్సిలర్లు పోచంపల్లి శ్రీనివాస్, శ్రవణ్ గౌడ్, బిజెపి నాయకులు దొండి ఈశ్వర్, పులి యుగేందర్, మిర్యాలకర్ కిరణ్, కలిగోట ప్రశాంత్,ఉదయ్ గౌడ్ తోట నారాయణ, రుద్ర శ్రీనివాస్ రైతులు పాల గంగాధర్, నారాయణపేట రాజకుమార్, రాజేందర్ పాల నాగరాజు బోగోడ మీది చిన్న బాజన్న, మల్లయ్య, సునీల్, రైతులు, బీజేపీ నాయకులు, పలువురు, పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరా సమీక్ష

పెండింగ్ కేసుల పరిష్కారం పై ఎస్పీ కీలక ఆదేశాలు
డా జి జానకి షర్మిల ఐపీఎస్

నిర్మల్ ప్రతినిధి, (సింగిడి): నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నేర సమీక్ష చేపట్టారు. పెండింగ్ కేసుల పరిష్కారం, ఈ-పెట్టీ కేసుల డిస్పోజల్, దసరా బందోబస్తు, దుర్గామాత నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి కీలక సూచనలు చేశారు.

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం

60, 90 రోజుల గడువుతో దర్యాప్తులో ఉన్న కేసులను నిర్దేశిత సమయంలోగా నాణ్యమైన దర్యాప్తుతో పూర్తి చేయాలని, కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఎస్పీ ఆదేశించారు.

ఈ-పెట్టీ కేసుల డిస్పోజల్

ఈ-పెట్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్ లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.:



దుర్గామాత, దసరా బందోబస్తు ఏర్పాట్లు

దసరా పండుగతో పాటు దుర్గామాత ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. నిమజ్జన



మార్గాలు, చెరువులు, వాగుల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి,నాదీ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, ణజ=దీ, ×o కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

చండీ రూపంలో అమ్మవారు.. భక్తితో పులకించిన ప్రజలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తహసీల్దార్ కె. రవికుమార్
- భక్తి భజనలతో మార్మోగిన ఆలయం.. భారీగా మహా అన్నదానం

మల్హర్, (సింగిడి): మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు మహాచండీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఈ సందర్భంగా మల్హర్ మండల తహసీల్దార్ కె. రవికుమార్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.భజనలతో ఆధ్యాత్మిక శోభ ఉత్సవాల్లో భాగంగా భవానీ మాత స్వాములు నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. మంగళహారతులు, అమ్మవారి



నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తుల జయజయధ్వానాలతో ఆలయం మార్మోగింది.భక్తులకు మహా అన్నదానంశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భవానీ భక్తులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తాడిచర్ల పెద్దమ్మ తల్లి ఆలయంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

గిరిపురంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

డోర్నకల్ /మరిపెడ (సింగిడి): మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచా యతీ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను గ్రామ సర్పంచ్ బాదావత్ నీలా సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామంలోని మహిళలు, చిన్నపిల్లలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడారు. మహిళల

ఆటపాటలు, సందడి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నపిల్లలు సైతం బతుకమ్మ పండుగలో ఆనందంగా పాల్గొని సందడి చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు సంప్రదాయాలను కాపాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

- పూలను కొలిచే సంస్కృతి తెలంగాణ రాష్ట్రానిది
- డాక్టర్ గుగులోత్ రవి నాయక్

డోర్నకల్ /మరిపెడ (సింగిడి): మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (పీహెచ్‌సీ)లో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించా రు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలతో ఆరోగ్య కేంద్ర ప్రాంగణం పూల సోయగాలతో కళకళలాడింది. రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుక మ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించే వైద్య, ఆరోగ్యసిబ్బంది అందరూ ఒకచోట చేరి సంప్రదాయ పండుగలను జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు.వేడుకల్లో మహిళా సిబ్బంది సంప్రదాయ దుస్తులు ధరించి,బతుకమ్మల చుట్టూ తిరుగుతూ



చప్పట్లతో, లయబద్ధమైన పాటలతో సందడి చేశారు.పండుగ వాతావరణంలో ఆరోగ్య కేంద్రం ఆవరణ సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ (పీహెచ్ఎన్) మంగమ్మ, సూపర్‌వైజర్లు ఆచార్యులు, లక్ష్మి కుమారి, మాధవి, సీనియర్ అసిస్టెంట్ కుమార్ పాల్గొన్నారు. అలాగే పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, ఝాన్సీ, అనిత, ఉపేంద్రతో పాటు నర్సింగ్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

రాజీతో పెండింగ్ కేసులకు మోక్షం

నవంబర్ 21న దేశవ్యాప్తంగా చెక్ బౌన్స్ కేసులపై ప్రత్యేక అదాలత్

మెట్‌పల్లి, (సింగిడి): పరస్పర రాజీ ద్వారా పెండింగ్ కేసులను పరిష్కరించుకోవచ్చని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 21న చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి దేశవ్యాప్తంగా ప్రత్యేక అదాలత్ నిర్వహించనున్నట్లు తెలి పారు. చెక్ బౌన్స్ కేసుల్లో ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో రాజీకి రావడం ద్వారా సమయం, ఖర్చులు ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. కేసుల పరిష్కారంలో కక్షిదారులకు సహకరిం చాలని, రాజీ ద్వారా వివాదాలను సామరస్యంగా పరిష్కరించేం దుకు ఇరుపక్షాల న్యాయవాదులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్,



అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడీ సుధాకర్, మీడియేషన్ కోఆర్డినేటర్లు బక్కూరి రమేష్, తునికి వేణుగోపాల్, పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి, పుప్పాల లింబాద్రి, ఎలముల రాంబాబు, గుమ్మడి రాజేశ్వర్, మగ్గిడి నర్సయ్య, కోల అశోక్, కాజీపేట ప్రవంతి, మామిడిపల్లి విజయలక్ష్మి, వెల్మల స్వప్న, రజిత తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, (సింగిడి): పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థినిగెలిపిం చుకో వాల్సిన అవసరం ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు.కాంగ్రెస్ వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థిరాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి హైదరా బాదులో పాలకుర్తి ఎమ్మెల్యేయశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను మర్యా దపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల కుర్తి నియోజకవర్గం పట్ట భద్రుల నుంచిఅత్యధికంగా కాంగ్రెస్ కు ఓట్లు పడేలా సహకరించాలని సర్వోత్తమ రెడ్డికో రారు.నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానునితె లిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మేరకు నోటిఫికేషన్లు,నిరుద్యోగ భృతి అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తు చేశా రు.ఏందిరా నిరుద్యోగులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందనిస్పష్టం చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిమాట్లాడుతూ.. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషిచేస్తామని తెలిపారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి దసరాకు స్వగ్రామాలకువచ్చే ఓటర్లను గుర్తించి నమోదు చేయిస్తామని గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వహ యాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని



పేర్కొన్నారు. నిరుద్యోగుల సమ స్యలను పరిష్కరిస్తూ వారికి అండగానిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వ మని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతిఓటరుకు వివరించాలని సూచించారు.

కాటారం తహసీల్దార్ చాంబర్‌లో కూలిన పైకప్పు

తప్పిన ప్రమాదం.. పలు సామాగ్రి ధ్వంసం

కాటారం, (సింగిడి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. తహసీల్దార్ చాంబర్‌లో సీలింగ్ సీట్లతో ఏర్పాటు చేసిన సీలింగ్‌పై భవనం పైకప్పు పెచ్చులు పడటంతో ఒక్కసారిగా సీలింగ్ కూలిపోయింది. దీంతో కింద ఉన్న కంప్యూటర్లు, టేబుళ్లు, ఫర్నిచర్‌తో పాటు ఇతర సామగ్రి ధ్వంసమయ్యాయి. ఘటన జరిగిన సమయంలో చాంబర్‌లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బుధవారం ఉదయం కార్యాలయానికి వచ్చిన



సిబ్బంది తహసీల్దార్ చాంబర్ సీలింగ్ కూలి ఉండటాన్ని గమనించారు. భవనం పైకప్పు నుంచి పెచ్చులు సీలింగ్‌పై పడటంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విధుల నిర్వహణ సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే



ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉండేదని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల స్థితిగతులను అధికారులు పరిశీలించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎన్‌హెచ్‌ఎం పోస్టుల ప్రొవిజనల్ జాబితా విడుదల

అభ్యంతరాల స్వీకరణకు అక్టోబర్ 15, 16 తేదీల్లో అవకాశం

పెద్దపల్లి, **(సింగిడి):** పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) కింద వైద్య ఆరోగ్యశాఖలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవి జనల్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆరో గ్య మిషన్ కార్యక్రమం కింద ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు 8, స్టాఫ్ నర్స్ పోస్టులు 15, ఎంఎల్‌హెచ్‌పీ పోస్టు లు 8, ఎస్‌టీఎల్‌ఎస్ పోస్టులు 2, ఏఎన్ఎం పోస్టులు 3, ఫార్మసిస్ట్ పోస్టు 1, పాథాలజిస్ట్ పోస్టు 1, ఓబీజీ స్పె షలిస్ట్ పోస్టులు 2 భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితాను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

జిల్లా వెబ్‌సైట్‌లో జాబితా

ప్రొవిజనల్ జాబితాను పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్ www.peddapalli.telangana.gov.in తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు డాక్టర్ పవిత్ర తెలిపారు.

రెండు రోజులే గడువు

జాబితాపై అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 15, 2026 నుంచి అక్టోబర్ 16, 2026 వరకు తమ అభ్యంతరాలను సంబంధిత కార్యాలయంలో సమర్పించాలని సూ చించారు. అభ్యర్థులు గడువులోగా అభ్యంతరాలను తెలియజేయాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi

శుక్రవారం 16-10-2026

పండుగ కానుకల పేరుతో డబ్బుల సేకరణపై చర్చ!

వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతున్న పోస్టర్..

వాస్తవాలపై స్పష్టత ఏది?

మామూళ్ల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

డివిజన్ ప్రజల డిమాండ్.. వాస్తవాలు తేల్చి చర్యలు తీసుకోవాలి

మెట్‌పల్లి, (సింగిడి): మెట్‌పల్లి పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి దసరా, దీపావళి పండుగల సందర్భంగా విలేకరులకు కానుకలు అందించేందుకు డబ్బులు సేకరిస్తున్నారనే ప్రచారం చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు ఓ పోస్టర్ ప్రస్తుతం వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతోంది. అంగన్వాడీ టీచర్లలోని కొందరు నాయకులు కేంద్రాల నుంచి డబ్బులు సేకరించాలని సూచిస్తున్నారనే ప్రచారం స్థానికంగా చర్చకు దారితీస్తోంది. అయితే, పోస్టర్ ప్రామాణికత, డబ్బుల సేకరణకు సంబంధించి వాస్తవాలు ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది.

డబ్బుల సేకరణపై ప్రశ్నలు

పండుగ కానుకల పేరుతో డబ్బులు సేకరించాలనే సూచనలు నిజంగానే వచ్చాయా? వచ్చినట్లయితే ఎవరి సూచనల మేరకు ఈ ప్రక్రియ జరుగుతోంది? ఒక్కో అంగన్వాడీ కేంద్రం నుంచి ఎంత మొత్తం అడుగుతున్నారు? సిబ్బంది స్వచ్ఛందంగా డబ్బులు ఇస్తున్నారా? లేక ఒత్తిడి ఏమైనా ఉందా? సేకరించిన మొత్తాన్ని ఎవరికి అందించాలనే ఉద్దేశం ఉంది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తున్నప్పుడు, పండుగ కానుకల పేరుతో డబ్బులు సేకరించాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయితే, ప్రచారం ఆధారంగా ఎవరినీ తప్పు చేసినవారిగా నిర్ధారించడం సరికాదు. ఈ వ్యవహారంలో వాస్తవాలు, ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

గత ఏసీబీ ఘటన నేపథ్యంలో చర్చ

మెట్‌పల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సంబంధించిన సీడీపీఓ పై రూ. 63 వేల లంచం కేసులో ఏసీబీ అధికారులు చర్యలు తీసుకున్నట్లు గతంలో వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాల నుంచి పండుగ కానుకల పేరుతో డబ్బులు సేకరిస్తున్నారనే ప్రస్తుత ప్రచారం చర్చకు దారితీస్తోంది. అయితే, గత ఏసీబీ ఘటనకు, ప్రస్తుతం వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారంలో ఉన్న పోస్టర్‌కు సంబంధం ఉన్నట్లు నిర్ధారించే ఆధారాలు లేవు. ఈ రెండు అంశాలను వేర్వేరుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

విజిలెన్స్ విచారణ చేపట్టాలి

అంగన్వాడీ కేంద్రాల నుంచి డబ్బుల సేకరణకు సంబంధించి వస్తున్న ప్రచారంపై విజిలెన్స్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు. అసలు డబ్బుల సేకరణ జరుగుతోందా? జరుగుతున్నట్లయితే ఎవరి సూచనల మేరకు జరుగుతోంది? అధికారులకు లేదా ఇతరులకు మామూళ్ల రూపంలో డబ్బులు చెల్లిస్తున్నారనే ప్రచారంలో వాస్తవమెంత? అనే అంశాలను సమగ్రంగా పరిశీలించి నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అంగన్వాడీ సిబ్బందిపై ఎవరైనా ఆర్థిక ఒత్తిడి తెస్తున్నారా? పండుగ కానుకల పేరుతో డబ్బులు సేకరించేందుకు ఏమైనా ఆదేశాలు ఇచ్చారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు. విచారణలో ఆరోపణలకు ఆధారాలు లభిస్తే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణల్లో వాస్తవం లేకపోతే ఆ విషయాన్ని కూడా స్పష్టం చేయాలని డివిజన్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

పారదర్శకతే కీలకం

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం విలేకరుల వృత్తిపరమైన బాధ్యత. అదే సమయంలో అంగన్వాడీ సిబ్బంది ఆత్మగౌరవం, స్వేచ్ఛ కూడా ముఖ్యమే. వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారంలో ఉన్న పోస్టర్ ఆధారంగా ఎవరిపైనా నిర్ధారణ కాని ఆరోపణలు చేయకుండా, సంబంధిత ఆధారాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. పండుగ కానుకల పేరుతో డబ్బుల సేకరణపై వస్తున్న ప్రచారంలో నిజమెంత? మామూళ్ల వ్యవహారానికి సంబంధించి ఏమైనా వాస్తవాలు ఉన్నాయా? అనే అంశాలపై విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను



నిగ్గు తేల్చి తగిన చర్యలు తీసుకోవాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన కాంగ్రెస్ నాయకులు



కమలాపూర్,(సింగిడి): మండల కేంద్రంలోని కాశింపల్లి లో నూతనంగ మంజూరైన ఇందిరమ్మ గృహాలకు బుధవారం ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాశింపల్లె కు 20 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించిన హుజు రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, మాజీ ఎంపిటిసి సయ్యద్ అంకుష్, డా మౌటం కుమారస్వామి,వార్డు సభ్యులు గంధసిరి అనిల్, పుల్ల శోభన్ బాబు, మాట్ల కళ్యాణ్ , షేక్ ఖాసిం, గుంపుల అశోక్, పర్శరాములు,పలువురు కార్యకర్తలు, లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

అయ్యవారిపల్లిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

నిరుపేద కుటుంబంలో సొంతింటి సంతోషం



బిక్కనూరు,(సింగిడి): బిక్కనూర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి హాజరై నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కు టుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు దోహ దపడుతోందని ఈ సంద ర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాల సత్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బ ర్రాజు, ఉపాధ్యక్షుడు బల్ల నర్సింహులు, ఇందిరమ్మ కమిటీ స భ్యులు దుర్గమ్మల రమేష్, సిద్ధరాములు, బాలరాజు, నరేష్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానేరు ఇసుక రవాణాకు పోలీసుల అడ్డుకట్ట

అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు..ఎస్సై శ్రీనివాస్



కాటారం, (సింగిడి): భూపాలపల్లి జిల్లా కాటారం మండలం విలాసాగర్ వద్ద మానేరు నుంచి ట్రాక్టర్ల ద్వారా జరుగుతున్న ఇసుక రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు చర్యలు చేప ట్టారు. ఇసుక అక్రమ రవాణా జరుగు తుండ న్న సమా చారంతో డీఎస్పీ సూర్యనారాయణ ఆదేశాల మేర కు ఎస్సై శ్రీనివాస్ బుధవారం ఇసుక ప్రాంతాన్ని పరి శీలిం చారు. ట్రాక్టర్ల య జమానులు, కూలీలతో మాట్లాడి నిబం ధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణాను చేయ వద్దని ఎస్సై హెచ్చరిం చారు. ఇసుక అక్రమ రవాణాను బందు పెట్టించేందుకు జేసీబీ సహాయంతో క్వారీకి వెళ్లే దారిలో గుంత తీయించి ట్రాక్టర్ల రాకపోకలను నిలిపివేశారు. ప్రభు త్వ నిబంధ నలను ఉల్లంఘిస్తూ ఇసుక తవ్వకాలు చేపట్టినా, అక్రమంగా రవాణా చేసినా బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ స్పష్టం చేశారు.

దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం





కమలాపూర్,(సింగిడి): మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ రాలచెట్టు వద్ద శ్రీ కనకదుర్గ మహిళా భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా బుధవారం నాలుగో రోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న దాత గందసిరి రవి కుమార్ దంపతులు, గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ భజన మండలి అధ్యక్షు రాలు పెరుమాండ్ల గౌరమ్మ, సభ్యులు జక్కులక్ష్మీ, పచ్చిమట్ల సరళ, మాధవి, జమున,శైలజ, మౌనిక, పబ్బు శైలజ భాగ్యలక్ష్మి, సరోజన, రాణి, సంధ్య, పద్మ, కవిత, రజిత, మేడిపల్లి అహల్య, ముక్కర మల్లికాంబ, మార్కమాధవి, సరిత, బైరి రాజమణి, కోండి స్వాతి, నిత్య, వేముల రజని, మండ అనూష, పర్కాల హారిక ,నెరెళ్ల స్వరూప, అంకారి అంజలి,శారదా, జేరిపోతుల రమ, మండ కల్యాణి, కొండ సహస్రా,దులంసాహితి, దాసరి స్వప్న, ఈటల రమ, మార్కరజిత, కునూరి లత, బండి పులక్క, మార్కఅశోక్, పచ్చిమాట్ల రాజయ్య, పెరుమాండ్ల పర్శరాములు,పబ్బు మల్లేష్,పలువురు భక్తులు పాల్గొన్నారు.

చండీదేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనం

నవరాత్రి ఉత్సవాల్లో అన్నప్రసాద వితరణ..

ముఖ్య అతిథిగా ఎస్సై ఎం. రాజు

ఖీమదేవరపల్లి (సింగిడి): ముల్కనూర్‌లో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు అమ్మవారు చండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బుధవారం శ్రీ గణేశ దుర్గ భవాని అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముల్కనూర్ ఎస్సై ఎం. రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారి సన్నిధికి చేరుకున్న ఆయనకు వివేకానంద యూత్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్సై రాజు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు, అలంకరణలను ఎస్సై అభినందించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.భక్తిభావం.. సేవాభావం కలగలిసిన ఉత్సవాలునవరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు అన్నదానం చేపట్టిన శ్రీ గణేశ దుర్గ భవాని అసోసియేషన్ సభ్యులకు వివేకానంద యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తి, ఐక్యత, సేవాభావంతో ఉత్సవాలు కొనసాగుతున్నాయి.



ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం

దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

జువ్వాడి నర్సింగరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు

మెట్‌పల్లి, (సింగిడి): పట్టణంలోని 7వ వార్డుకు చెందిన అనసూర్య--నర్సిం దంపతులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని బుధవారం గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

శాలువాలతో సత్కారం

గృహప్రవేశం అనంతరం అనసూర్య--నర్సిం దంప తులు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్, నాలుగో, ఏడో వార్డుల కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ జాకీర్‌లను శాలువాలతో సత్కరించారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంలో సహకరించిన వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





స్వామివారిని దర్శించుకున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనంభ

మల్యాల, (సింగిడి): జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనంభ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు . ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మల్యాల, కొడిమ్యాల, తాసిల్దారులు శ్రీనివాస్, నరేష్ ,ఏఈఓ హరిహర నాథ్ ,ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, స్థానాచార్యులు కపిందర్, ఆలయ పరిశీలకులు అశోక్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన





హుస్నాబాద్‌లో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

అర్హులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు

హుస్నాబాద్ (సింగిడి): గ్రామీణ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలోని కంటి సంరక్షణ కేంద్రం (కేఎస్ఈసీ), స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ సహకారంతో చేపట్టిన 'క్లోజింగ్ ది గ్యాప్' ప్రాజెక్టులో భాగంగా పలు సేవలను అందిస్తోంది. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలు సంపత్,వార్డు సభ్యులు,ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి ఆరోగ్య పరిరక్షణ, కంటి సమస్యలను ముందస్తుగా గుర్తించడం, అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు, అర్హులైన వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు అందించే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

గ్రామాభివృద్ధి పనుల వివరాలు వెల్లడించాలి

ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించిన నందిగామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు.

నల్లబెల్లి, (సింగిడి): నల్లబెల్లి మండలం లోని నంది గామ, గ్రామపంచా యతీలో పంచాయతీ కార్యదర్శి చేపడుతున్న అభివృద్ధి పనులు, వాటికి సం బంధించిన ఆర్థిక వివరాలను పూర్తిస్థాయిలో తెలియ జేయాలని ఉపసర్పంచ్ మేడపెల్లి శంకరయ్య తండ్రి పేరు సారంగం కోరారు. ఈ మేరకు నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి (ఎంపీడీవో) కివినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపస ర్పంచ్ మాట్లా డుతూ.. ఏడో వార్డు సభ్యుడిగా ఎన్నికైన తాను, వార్డు సభ్యుల, సహకారం తో,ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యా నని తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులు, వాటి ఖర్చులు, ఆర్థిక లావాదేవీలకు,సంబంధించిన వివ రాలు తనకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాభి వృద్ధికి తన వంతు సహకారం అందించేం దుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. గ్రామపం చాయతీలో చేపట్టే పనుల వివరాలు తనకు పూర్తిస్థా యిలో అందడం లేదని, ఇకపై గ్రామంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి సంబంధిం చిన,సమాచా రాన్ని ముందుగానే తెలియజేయాలని కోరారు. గ్రామాభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తూ, ప్రజా ప్రతి నిధులకు తగిన సమాచారం అందించాలని అధి కారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మొదటి వార్డు సభ్యురాలు ఇంగోలి ఉమా, రెండో వార్డు సభ్య రాలు అడ్డ శ్రీదేవి, ఐదో వార్డు సభ్యురాలు భూక్య సుజాత, ఎనిమిదో వార్డు సభ్యుడు తేజవతి రాజు, తొమ్మిదో వార్డు సభ్యురాలు మూడు కల్పన పాల్గొన్నారు.



బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఏకం కావాలి.

నల్లబెల్లి,(సింగిడి): బీసీల హక్కుల సాధనకు రాజక ీయాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పిలుపునిచ్చారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల న్నారు. ఈ అంశా లపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ,రూ పొందించేందుకు వరంగల్ నగరంలోని శివనగర్ ఉర్సు జంక్షన్ సమీపంలోని రాజశ్రీ గార్డెన్‌లో సమితి రెండో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీసీ కులగ ణన చేపట్టాలని బీసీ సంఘాలు, మేధావులు చాలాకాలంగా డిమాం డ్ చేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కలతోపాటు బీసీల కులాలవా రీగా గణన చేపట్టి, జనాభా నిష్పత్తికి అనుగుణంగా హక్కులు, అవకా శాలు కల్పించాలని కోరారు. బీసీల కు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, శాసనసభ, పార్లమెం టులో తగిన ప్రాతినిధ్యం కల్పించా లని పేర్కొన్నారు. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈడబ్ల్యూఎస్ కింద 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వం, బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని,విమర్శించారు. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు అమలవుతున్న రిజర్వేషన్లతోపాటు స్థానిక సంస్థలు,



చట్టసభల్లోనూ తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నా రు. బీసీలు సమాజ సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఆశించిన స్థాయిలో అవకాశాలు లభించడం లేదని అన్నారు. ప్రభుత్వ నిధులు బీసీల అభివృద్ధికి సమర్థంగా వినియోగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రకృతి వనరుల ప్రయోజనాలు ప్రజలకు అందేలా చూడాలని కోరారు. కులమతాలకు అతీతంగా రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుకో వాలని కుమారస్వామి సూచించా రు. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ వర్గాలను కలుపుకొని ఐక్యంగా ఉద్యమిస్తే సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్య సాధనకు బాట లు వేయవచ్చన్నారు. బీసీల హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, భవిష్యత్తులో బలమైన ఉద్యమాన్ని నిర్మించడమే మహాసభల ప్రధాన లక్ష్యమని తెలిపారు. బీసీలంతా వయోభేదం లేకుండా మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని చింతకింది కుమారస్వామి కోరారు.

వేణు గోపాల స్వామి ఆలయ గోశాల నూతన కమిటీ ఎన్నిక



తొర్రూరు (సింగిడి): గోమాత రక్షణ అందరు బాధ్యత అని వాటిసంరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్‌చెప్పారు బుధవారం డివిజన్ కేంద్రంలో ఉన్న శ్రీ వేణు గోపాల స్వామి ఆలయగోశాల తొర్రుర్ నూతన కమిటీ నూతనంగా ఏర్పాటు చేసినట్లు గోశాల వ్యవస్థాపకకార్యదర్శి డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅధ్యక్షులు గా మన్నెం వెంకన్నప్రధాన కార్యదర్శి గా తూర్పటి వెంకటేశ్వర్లుకోశాధికారి గా పోతరాజు రాంప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుతెలిపారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతోబాధ్యతలు అప్పగించినందుకు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలుతెలుపుతున్నామని అన్నారు. గోశాల అభివృద్ధికి సభ్యులు దాతలు ట్రస్టెంబర్లు సహకరించాలని అన్నారు గోశాలలో సుమారు 100 ఆవుల వరకు ఉన్నాయనివాటిని సౌరక్షించడానికి గోదాన గ్రాసము అవసరం పడతాయని గతంలోసహకరించినట్లుగా మా కమిటీ కూడా సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలోగౌరవ అధ్యక్షులుగా గతంలో గోశాల అభివృద్ధికి కృషిచేసిన దారం కుమార్స్వామి, ఉపాధ్యక్షులు మాశెట్టి రమేష్ ,దార నాగ శివప్రసాద్, కక్కెరరజశేఖర్కట్టారి నాగేంద్ర చారి,వజినపెల్లి శ్రీనివాస్,10 కార్య నిర్వాహక సభ్యులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలోపల్లె కుమార్, శ్రీమాన్, పుట్ట కుమార్, తొట్ల కిషోర్, సొంటి రెడ్డిభాస్కర్ రెడ్డి, నడిగడ్డ సందీప్ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

నిరుపేదల సొంతింటి కల సాకారానికి ముందడుగు



బిక్కనూర్,(సింగిడి): బిక్కనూర్ మండలం రామేశ్వ ర్‌పల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, పీఏసీఎస్ చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,తిప్పాపూర్ సింగిల్ విండో చైర్మన్ తిరుపతి భీంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ గొల్లపల్లి వినోద్ కుమార్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నాగర్తి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఏలేటి బాప్ రెడ్డి, వార్డు సభ్యులు ఒల్లపు శశికుమార్, భవాని, ధర్మస్వామి, మన్నె కళ్యాణి రవి, మద్ది కృష్ణారెడ్డి, కూతురు రమేష్, పనాస రాజు, గ్రామ కార్యదర్శి శ్యామ్, సొసైటీ డైరెక్టర్లు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కౌసల్య నాగరాజు, పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎన్నికలలో నకలి కుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించిన డిచ్పల్లి శారద...

కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేయాలి...
యువజన కాంగ్రెస్ నాయకులు తోపారం భగత్ డిమాండ్..



ఆర్మూర్, (సింగిడి): ఫిబ్రవరి 2026 లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికలలో, ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని 8 వ వార్డుకు చెందిన డిచ్పల్లి శారద రాజ్యాంగానికి విరుద్ధంగా నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో పోటీలో నిలబడి గెలుపొందారని, పూర్తి స్థాయి విచారణ జరిపించాలని యువజన సంఘాల నాయకులు తోపారం భరత్, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, డిచ్పల్లి శారద పొందిన కుల ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టి అట్టి కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేయాలని, కౌన్సిలర్ గా గెలుపొందిన సభ్యత్వాన్ని రద్దు చేయాలని వారు ఉన్నతాధికారులను కోరారు. సుప్రీంకోర్టు క్రిస్టియన్ మతం లోకి మారిన దళితులకు ఎస్సీ,హోదా వర్తించదు,అని ఇచ్చిన తీర్పు ను ఇచ్చిన నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తూ అమలు చేయాలని వారు అన్నారు. ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా డిచ్పల్లి శారద క్రైస్తవ మతంలోకి ఉండగా, తను మాదిగ కుల కులస్తురాలిగా అధికారులను మోసం చేసి, మాదిగ కుల సర్టిఫికేట్ తో ఎన్నికల్లో పోటీ చేసింది, కానీ అధికారులు వారి పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు, తను గెలుపొందినప్పటికీ అది చెల్లదని, దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా హైకోర్టు దీనిపై సమగ్రంగా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలను జారీ చేయడం జరిగింది అని వారు తెలిపారు.సదరు కౌన్సిలర్ తాను క్రిస్టియన్ మతాన్ని ఆచరిస్తున్నారు, అని అనేక ఆధారాలు కూడా మీడియా వాళ్లకు సమర్పిస్తున్నాం అని తెలిపారు, కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్మూర్ డివిజన్ సబ్ కలెక్టర్ , అదే విధంగా స్థానిక ఎమ్మార్వో చిత్తశుద్ధితో తప్పుడు కుల ధ్రువీకరణతో పోటీ చేసిన దానిపై పూర్తిస్థాయిలో జిల్లా, డివిజన్, మండల అధికారులు ప్రత్యేకతలు తీసుకొని హైకోర్టు ఆదేశాల మేరకు పూర్తిస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మీరు క్రింది స్థాయి నుండి సమగ్రమైన విచారణ జరిపించి, ఆమె పై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరుత్పం కాకుండా చూడాల్సిన బాధ్యత మీదని వారు అన్నారు. అదేవిధంగా నకిలీ ధ్రువీకరణ పత్రాలతో రాజ్యాంగాన్ని, ప్రభుత్వ అధికారులకు మోసం చేసిన డిచ్పల్లి శారదపై కఠిన చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకులు కోరారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నకలి ధ్రువపత్రాలు సమర్పించిన వారిపైన, భవిష్యత్తులో ఇటువంటి తప్పుడు ధృవీకరణలతో ఎన్నికలలో పోటీ చేయకుండా ఆమెను బ్లాక్ లిస్టులో పెట్టాలని, అదేవిధంగా డిచ్పల్లి శారదకు సహకరించిన అధికారుల పైన డిచ్పల్లి శారదను ఆమోదించిన వారి పైన ఎన్నికల నిబంధన వారి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో దీనిపైన సుప్రీంకోర్టు వరకు వెళ్లడానికైనా సిద్ధమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్, సాయికుమార్, పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు





మున్సిపల్ చైర్‌పర్సన్ తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు

తొర్రూరు,(సింగిడి): తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతీకగానిలిచే బతుకమ్మ పండుగను తొర్రూరు మున్సిపాలిటీ ఆధ్వ ర్యంలో ఘనంగానిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం సా యంత్రం 6 గంటలకు తొర్రూరు మున్సిపల్కార్యాలయ ప్రాంగ ణంలో బతుకమ్మ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిం చారు.మున్సిపల్ చైర్‌పర్సన్ తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకల్లో మహిళా సంఘాల సభ్యులు, రిసోర్స్ పర్సన్లు (ఆర్‌పీలు) ఉత్సాహంగాపాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఏర్పాటుచేసి, తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా పండుగ సంబరాలనునిర్వ హించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మల చుట్టూ చేరి వేడుకల్లోపాల్గొనడంతో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునేబతుకమ్మ పం డుగకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. తరత రాలుగావస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, భావితరాలకు తెలంగాణ సంస్కృతి,ఆచార వ్యవహారాలను పరిచయం చేయ డంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉత్సవా లనునిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ శ్యాం సుందర్, కౌన్సిలర్ ముద్దసానిసురేష్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు,రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు. అందరూ కలిసి బతుకమ్మ ఉత్సవాలను విజ యవం తంగా నిర్వహించారు.

బతుకమ్మ, దసరా పండుగల తేదీలు ఖరారు...

పంచాంగం పరిశీలించి తేదీలు సూచించిన పురోహితులు నంబి పార్థసారథి



ఆర్మూర్, (సింగిడి): నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణంలో బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణ తేదీలను భీంగల్ మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ సభ్యుల కు భీంగల్ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ ధర్మకర్త పురోహితులు పురోహితులు నంబి పార్థసారథి పంచాంగాన్ని పరిశీలించి పండుగల తేదీలను సూచించారు. దీంతో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, సర్వ సమాజ్ కమిటీ సభ్యులు పురోహితులు తెలియజేసిన తేదీలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు బతుకమ్మ పండుగను అక్టోబర్ 17వ తేదీ శనివారం, దసరా పండుగను అక్టోబర్ 20వ తేదీ మంగళవారం నిర్వహించాలని నిర్ణయించారు. పట్టణ ప్రజలందరి సహకారంతో పండుగలను సంప్రదాయబద్ధంగా, ఐకమత్యంతో, ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షులు పతాని కృష్ణ, ఉపాధ్యక్షులు రఘు, కౌన్సిలర్లు తోట సతీష్, సాంగ్య నాయక్,కాంగ్రెస్ నాయకులు బోధిరే స్వామి, జే.జే. నరసయ్య, అనంతరావు, బి.ఆర్.ఎస్. నాయకులు బోధిరే నరసయ్య, మల్లెల ప్రసాద్, పురోహితులు నంబి పార్థసారథి, తదితరులు, పాల్గొన్నారు.

విద్యుత్ ఉచ్చులే అశోక్ మృతికి కారణం..!

మృతదేహాన్ని వాగు ఒడ్డున పొదల్లో పడేసిన నిందితులు
ఇద్దరి అరెస్ట్.. మరొకరి కోసం పోలీసుల గాలింపు

కాటారం/ మహాముత్తారం, (సింగిడి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలో జడల అశోక్ మృతి కేసులో మిస్టరీ వీడింది. అటవీ జంతువులను వేటాడేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల ఉచ్చులకు తగిలి అశోక్ మృతిచెందినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ ఘటనలో తమ పాత్ర బయటపడు తుందనే భయంతో మృతదేహాన్ని వాగు ఒడ్డున ఉన్న పొదల్లో పడేసినట్లు గుర్తించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నిందితులు అటవీ జంతువులను వేటాడేందుకు అక్రమంగా విద్యుత్ తీగల ఉచ్చులు ఏర్పాటు చేసేవారు. యామన్‌పల్లి--నిమ్మగూడెం ప్రధాన రహదారి సమీపంలోని 11కేవీ విద్యుత్ లైన్ నుంచి ఇనుప బైండింగ్ వైర్లకు విద్యుత్ సరఫరా కలిపి అటవీ ప్రాంతంలో ఉచ్చులు అమర్చేవారు. ఈ క్రమంలో యామన్‌పల్లి శివారులోని అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చులకు పోడు భూమి పనుల నిమిత్తం అక్కడికి వచ్చిన అజమ్‌నగర్‌కు చెందిన జడల అశోక్ (32) తగిలి శు క్రవారం రాత్రి అక్కడికక్కడే మృతిచెందాడు. మరుసటి రోజు తెల్లవారుజామున ఉచ్చులను పరిశీలించేందుకు వెళ్లిన నిందితులు అశోక్ మృతదేహాన్ని గుర్తించారు. తమ ఉచ్చుల కారణంగానే అతడు మృతిచెందిన విషయం బయటపడితే పోలీసులకు చిక్కుతామనే భయంతో మృతదేహాన్ని ఓ కర్రకు కట్టి మోసుకెళ్లి, సుమారు కిలోమీటరు దూరంలోని వాగు ఒడ్డున ఉన్న పొదల్లో పడేసినట్లు విచారణలో తేలింది. అనంతరం పోలీసులకు చిక్కకుండా అడవిలో దాక్కొని మహారాష్ట్రకు పారిపోయేందుకు ప్రయత్నించారు. నమ్మద గిన సమాచారం మేరకు కాటారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జునరావు నేతృత్వంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది యామన్‌పల్లి శివారులోని చెరువు సమీపంలో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న రత్నం వంశీకృష్ణ (31), రత్నం రాజు అలియాస్ రాజేందర్, తలారి రాజేందర్‌లను గుర్తించారు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా రత్నం వంశీకృష్ణ, రత్నం రాజు అలియాస్ రాజేందర్‌లను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి నేరానికి ఉపయోగించిన ఇనుప బైండింగ్ వైర్, కాటన్ వైర్, ఒక స్మార్ట్‌ఫోన్, ఒక కీప్యాడ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన ఇద్దరిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన కాటారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జునరావు, ఎస్ఐలు రమేష్, మహేందర్‌కుమార్, సీహెచ్. శ్రీనివాస్, మహేష్‌తో పాటు పోలీసు సిబ్బంది రాజు, హరీష్, సత్యనారాయణ, లక్ష్మీరాజు, విక్రమ్, హరికుమార్, తిరుపతి, మశుక్, ఐటీ కోర్ వేణులను ఉన్నతాధికారులు అభినందించారు. అటవీ జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగల ఉచ్చులు ఏర్పాటు చేయడం ప్రమాదకరమైన, చట్టవిరుద్ధమైన చర్య అని కాటారం డీఎస్పీ తెలిపారు. ఇలాంటి ఉచ్చుల వల్ల అటవీ జంతువులతో పాటు మనుషుల ప్రాణాలకు సైతం ముప్పు వాటిల్లుతుందన్నారు. ఎక్కడైనా అక్రమ విద్యుత్ ఉచ్చులు కనిపించినా, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శివ సాయి సంస్థలో బతుకమ్మ సంబరాల సందడి!

సంప్రదాయానికి పెద్దపీట.. సంబరాల్లో మునిగితేలిన శివ సాయి ఉద్యోగులు
ఎండీ ఆదేశాలతో ఘనంగా వేడుకలు..
ముఖ్య అతిథులుగా సీనియర్ డైరెక్టర్ నాగుల కమల, మాజీ మేయర్ జాలి రాజమణి



గోదావరిఖని, (సింగిడి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గోదావరిఖని శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కంపెనీ గౌరవనీయులైన ఎండీ సార్ ఆదేశాల మేరకు, షేర్‌హోల్డర్ నాగుల శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో శివ సాయి ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగ సంబరాలను అంబరాన్నంటేలా జరుపుకున్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తూ, పూల పండుగ వైభవాన్ని చాటిచెప్పారు. సంస్థ ఉద్యోగులంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొనడంతో బ్రాంచ్ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ సీనియర్ డైరెక్టర్ శ్రీమతి నాగుల కమల, మాజీ మేయర్ జాలి రాజమణి ముఖ్య అతిథులుగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. వారి రాకతో కార్యక్రమానికి మరింత ప్రత్యేకత చేకూరింది. ఉద్యోగులం దరితో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనంగా బతుకమ్మ వేడుకలు

షేర్‌హోల్డర్ నాగుల శ్రీధర్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కంపెనీ సీనియర్లు, ఇన్‌చార్జీలు, ఉద్యోగులు, ఎంఎస్‌లు, వీఎస్‌లు, నూతన సభ్యులు సమష్టిగా విజయవంతం చేశారు. సంస్థలో పనిచే స్తున్న ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కంపెనీ సీనియర్లు బండారు సరిత, దొంత కనకలక్ష్మి, బుర్ర రజిత, గుండేటి సరిత, జనగామ సుగుణ, పెనుగొండ స్వాతి, అనిశెట్టి స్వప్న, నాగుల సాయిప్రియ, కొమ్మరాజుల స్వరూప, కుంచపు రాజేశ్వరి పాల్గొన్నారు.అలాగే సీనియర్ ఇన్‌చార్జి చిలుక ప్రేమలత, జూనియర్ ఇన్‌చార్జి పులికంటి సుజాత, చిలుక నారాయణ, ఇనుగాల రజిత, కంటే పద్మ, కరెంగుల మాధవి, దబ్బేట రజిత, బోయిన శ్రీలత, జూపాక నిర్మల, గొర్రె స్వాతి, దుడ్డేల జీవిత, రంగం కళ్యాణితో పాటు ఇతర ఉద్యోగులు, ఎంఎస్‌లు, వీఎస్‌లు, నూతన సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కంపెనీ సీనియర్ డైరెక్టర్ నాగుల కమల మాట్లాడుతూ, శివ సాయి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉద్యోగులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన కంపెనీ ఎండీ సార్‌కు శివ సాయి ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని మాజీ మేయర్ జాలి రాజమణి పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించిన కంపెనీ ఎండీ సార్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య ఆత్మీయతను, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం ద్వారా శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చింది. ఉద్యోగులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

బాలికల హక్కులపై అవగాహన కార్యక్రమం

జిల్లా కార్యదర్శికందుకూరి పూజ



వరంగల్, (సింగిడి): కాశీబు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కాశీబుగ్గలోని స్వధార్ హోమ్‌లో బాలికలు, మహిళల హక్కులు, రక్షణ విద్య, ఆరోగ్యం సమానత్వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి. పూజ, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ ఆర్. సురేష్, స్వధార్ హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కందుకూరి. పూజ మాట్లాడుతూ, బాలికలు, మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి అన్యాయం, వేధింపులు లేదా వివక్షకు గురైనప్పుడు ధైర్యంగా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. బాలికల విద్య, భద్రత, స్వావలంబనకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హోంలో ఆశ్రయం పొందుతున్న మహిళలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని వివరించారు. అనంతరం స్వధార్ హోమ్‌లో బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటుతూ, మహిళలు, హోమ్ సిబ్బంది కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు వారికి ఆత్మవిశ్వాసం, సామాజిక భద్రత కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.





మోదీ 25ఏళ్ల పాలనలో అభివృద్ధి దిశగా భారత్..

కేంద్ర పథకాలతో కోట్ల మంది లబ్ధి
ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో భారతదేశం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ప్రపంచంలో విశ్వ గురువుగా నిలువస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా రాజకీయ జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రద్ధానంద్ గంజిలో బుధవారం " చాయ్ మిలన్ ఏ మోదీ జీ 25" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా 12 ఏళ్ల దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ఎనలేని ప్రజాసేవ చేస్తున్నారని గుర్తు చేశారు. అనేక పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చి రైతులు, మహిళలు, పేద కుటుంబాలు, వృద్ధులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు అండగా నిలుస్తున్నారన్నారు. వైద్యం, ఇల్లు, బ్యాంకింగ్, ఆహార భద్రత వంటి రంగాల్లో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. జన్‌ధన్ యోజన ఉజ్వల యోజన కిసాన్ సామాన్ నిధి ఆయుష్మాన్ భారత్ ఆవాస్ యోజన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన జల్జీవన్ మిషన్ తదితర పథకాలతో కోట్ల మంది లబ్ధిపొందుతున్నారన్నారు. 2014 తర్వాత జాతీయ రహదారులు, రైల్వే, ఆసుపత్రులు, అంతరిక్షం, వైమానిక, సైనిక రంగాల్లో ఎన్నో రెట్ల వృద్ధి జరిగిందన్నారు. భారతదేశ జిడిపి 10వ స్థానం నుంచి ఏకంగా 4వ స్థానంకి ఎగబాకడం కేవలం మోదీ వల్లనే సాధ్యమైందని చెప్పారు. అనంతరం ఇందూరు ఛాయ్ వాలా మాదాసు స్వామి యాదవ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని కొనియాడారు. నిరుపేద తల్లి కడుపున పుట్టి రైలులో చాయ్ విక్రయిస్తూ ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. 25 సంవత్సరాల ఈ ప్రజా రాజకీయ జీవితం రాబోయే తరాలకు మార్గదర్శనం వంటిదన్నారు. తన కుటుంబ మూలాలు కూడా చాయ్ అమ్మిన కుటుంబానికి చెందినవి కావడం పట్ల ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు శ్యామ్, కార్పొరేటర్లు బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ కిషోర్, గుమస్తా సంఘం అధ్యక్షులు బాలు, దదువై సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హమాలీ సంఘం అధ్యక్షులు అంజయ్య యాదవ్, పైట వెంకటేశం, ఆగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అట్ల బతుకమ్మ సంబరాలు!

- మహాచండీ అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,ఎమ్మెల్యే సతీమణి ప్రమీల











డోర్నకల్ /మరిపెడ, (సింగిడి): తెలంగాణ సంస్కృ తి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు మరి పెడలో ఉత్సాహభరిత వాతావర ణంలో కొనసాగుతు న్నాయి. ఇందులో భాగంగా బుధవారం మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో, మరిపెడ శివాలయ మాన్యం ప్రాంగణంలో నిర్వహిం చిన ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచం ద్రు నాయక్ సతీమణి డాక్టర్ ప్రమీలతో కలిసి మహాచండీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆడప డుచుల ఆత్మీయతకు, పూల పండు గ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో ప్రజాప్రతిని ధులు, నాయకులు పాల్గొనడంతో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు గుగులోత్ నీలా లచ్చిరాం,కాంతమ్మ కరణ్ సింగ్,సత్యవతి యుగంధర్, జాటోతు సురేష్,జియో రమేష్, మెరుగు రాము, పానుగోతు రాములు, డీసీసీ సభ్యుడు కుడితి నరసింహ రెడ్డి, మాజీ టౌన్ అధ్యక్షుడు తాజోద్దీన్,అలువాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి భిక్షపతి, గుండగాని వేణు, పర్వీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలకు నిరసనగా సబ్‌స్టేషన్ ముట్టడించిన రైతులు...



ఆర్మూర్, (సింగిడి): వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన రైతులు విద్యుత్ కోతలను నిరసిస్తూ బుధవారం రోజున సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. రోజుకు కేవలం ఏడు గంటల విద్యుత్ మాత్రమే అందిస్తున్నారని,అది కూడా నిర్దేశిత సమయానికి సక్రమంగా సరఫరా కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి విద్యుత్ ఎంతో కీలకమైన సమయంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో పంటలకు నీరందించలేకపోతున్నామని రైతులు వాపోయారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సాగు చేస్తున్న పంటలకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.

సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్...

విద్యుత్ కోతల కారణంగాచేతికొచ్చే సమయంలో పంటలు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ సరఫరా వల్ల సరిగా అందించకపోవడం వల్ల, తరచూ మూటలు సైతం కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి వరకు ఎరువులతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఇప్పుడు కరెంటు కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయ పనులు దెబ్బతింటున్నాయని, అధికారులు తక్షణమే స్పందించి వ్యవసాయానికి నిరంతరాయంగా నిర్ణీత సమయం మేరకు విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని నర్సాపూర్ గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ విద్యార్థులకు ఆటలు



ధర్మారం (సింగిడి):మండలంలోని ఖిలావనపర్తి గ్రామంలో ఈరోజు సర్పంచ్ మోతె కనకయ్య మరియు ప్రథమ్ స్వచ్ఛందసేవ సంస్థ సభ్యురాలు ఈదునూరి పద్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దసరా సెలవులను పురస్కరించుకొని పిల్లల్లో ఉత్సాహం నింపడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి వినూత్నమైన ఆటలపోటీలను నిర్వహించడం జరిగింది, అలాగే తల్లులు కూడా బతుకమ్మ ఆడడం జరిగింది.అనంతరం విజేతలకు బహుమతులను అందించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోనులకు అతుక్కు పోకుండా మంచి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతె కావ్య -వెంకటస్వామి, వార్డు సభ్యులు సాగంటికుమార్, పాలగాని అనిత -రాజమల్లు, జెంగిలి గట్టుస్వామి, బహుమతుల దాత చొప్పరి కృష్ణ, అంగన్వాడీ టీచర్ మద్దునాల లక్ష్మీ, ప్రి ప్రైమరీ టీచర్ మోతె మమత, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

కళాశాల భవన నిర్మాణం, ఇష్మ్ ఫ్యాకల్టీ నియామకానికి ఎమ్మెల్యే వినతి



నిర్మల ప్రతినిధి, (సింగిడి): హైదరాబాద్‌లోని నాంపల్లి ఇంటర్మీడియట్ బోర్డు కార్యా లయంలో ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ అభిలాష అభినవ్ ను ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ కలిసి వినతిపత్రం అందజేశారు.ముధోల్ నియోజక వర్గంలోని తానూర్ జునియర్ కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయడంతో పాటు, విద్యార్థులకు నాణ్య మైన విద్య అందించేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గెస్ట్ ఫ్యాకల్టీని త్వరితగతిన నియమించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆధునిక సౌకర్యాలతో కూడిన కళాశాల భవనాన్ని మంజూరు చేసి, గెస్ట్ ఫ్యాకల్టీ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. డైరెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

విబిజి రామ్ జీ పథకం కింద అర్హులందరికీ ఉపాధి కల్పించాలి



నీటి సంరక్షణ పనులు విరివిగా చేపట్టాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ ప్రతినిధి, (సింగిడి): గ్రామీణ ప్రాంతాల్లో వివిజి రామ్ జీ పథకం అమలు, అర్హులకు ఉపాధి కల్పన, నీటి సంరక్షణ పనులు చేపట్టే అంశాలపై జిల్లా కలెక్టర్



బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో వివిజి రామ్ జీ జాబ్ కార్డులు కలిగిఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకుగానూ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, క్షేత్ర సహాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం చేత వ్యవసాయం, తదితర అంశాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరికీ వివిజి



రామ్ జీ కింద 125 రోజుల పని కల్పించాలన్నారు. ఉపాధి కల్పన ద్వారా పేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందించినట్లవుతుందన్నారు. ఈ పథకం కింద 375 రకాల పనులు చేసుకోవచ్చని, జిల్లాలో అవకాశం ఉన్న పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పనికి వెళ్లేలా ప్రజల్ని ప్రోత్సహించాలని తెలిపారు. నీటి సంరక్షణ పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీనిద్వారా పేదలకు ఉపాధి కల్పించడమే కాకుండా, భూగర్భ జలాల సంరక్షణకు తోడ్పడినవారమవుతామని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేశ్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

కొనరావుపేటలో ఉచిత వైద్య శిబిరం

సీజనల్ వ్యాధులపై అవగాహన.. దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపునకు పరీక్షలు

మెట్‌పల్లి, (సింగిడి):జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని కొనరావుపేట గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపునకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, సురక్షితమైన తాగునీటిని వినియోగించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. అలాగే రక్తపోటు, మధుమేహం వంటి నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ)ను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వాటి వల్ల కలిగే అనారోగ్య సమస్యలను తగ్గించవచ్చని వివరించారు. శిబిరంలో గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడంతో పాటు మందులు పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడం, వ్యాధులను ముందస్తుగా గుర్తించడం, ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ అంజిత్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారు గంగారెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాణప్రతాప్ పరంధాములు, ఆరోగ్య శాఖ సిబ్బంది సీహెచ్ఓ వెంకటలక్ష్మి, హెచ్ఈఓ రమేష్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



లయన్స్ కంటి ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం



బోధన్, , (సింగిడి): బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రిలో బుధవారం లయన్స్ క్లబ్‌ఆఫ్ బోధన్ శ్రీహరిసేవ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. క్లబ్ సభ్యులు లయన్ హనుమంతరావు పాటిల్ జన్మదినం సందర్భంగా రోగులకు, సహాయకులకు అన్నదానం నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని బహుధా న్యపురి రీజియన్ చైర్ పర్సన్ లయన్ తన్నీరు సుబ్బారావు, వైద్యులు లయన్ టి.అరుణ్ కుమార్, సాయి కృష్ణ లయన్ లక్ష్మి కాంత్, క్లబ్ సభ్యులు లయన్ హనుమంతరావు పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహిత బతుకమ్మలకు బహుమతులు..



నీరుకుళ్లలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

ప్రకృతి పరిరక్షణకు పెద్దపీట....

సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్....

సుల్తానాబాద్,(సింగిడి):తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల గ్రామంలో అంబరాన్నంటాయి. గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సంబరాల్లో మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల బతుకమ్మలతో ఆటపాటల మధ్య సందడి చేశారు.

సహజ పూల బతుకమ్మలకు ప్రోత్సాహం...

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా, కృత్రిమ రంగులు, రసాయన పదార్థాలు లేకుండా సహజసిద్ధమైన పూలతో రూపొందించిన బతుకమ్మలకు నిర్వాహకులు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమంగా నిలిచిన మూడు



బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పంచాయతీ అధికారి దేవి, మండల పంచాయతీ అధికారి మౌనిక హాజరై వేడుకలను తిలకించారు.

సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణ

ఈ సందర్భంగా సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతిపై మనకున్న ప్రేమకు ప్రతీక అని పేర్కొన్నారు. పండుగల నిర్వహణలో సంప్రదాయాలను కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యంఇవ్వాలనిసూచించారు.భవిష్యత్తులోనూ గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు ఉత్సాహం గా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవం తం చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పర్యావరణహిత బతుకమ్మలకు బహుమతులు అందజేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

గౌరవెల్లి అవార్డు జాబితాపై అధికారుల ఆరా!

ఏడు గ్రామాల వివరాలపై ఆర్డీవో విచారణ..

ప్రజల నుంచి సమాచారం సేకరణ



భీమదేవరపల్లి (సింగిడి):గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అవార్డు జాబితాపై అధికారుల విచారణతో ప్రాజెక్టు పరిధిలోని ఏడు గ్రామాల్లో చర్చ మొదలైంది. అవార్డు జాబితాలో పొందుపరిచిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిం చడంతో పాటు, ఆయా గ్రామాల ప్రజల నుంచి సంబంధిత సమా చారాన్ని అధికారులు సేకరించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలోని కొత్తకొండ, గట్ల నర్సిం గాపూర్, ముస్తాఫాపూర్, ముల్కనూర్, వంగర, మల్లారం, ముత్తా రం గ్రామాలకు సంబంధించిన అవార్డు జాబితాపై ఆర్డీవో ఎన్. వెంకటేష్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జాబితాలోని వివరాలను పరిశీలించి, సంబంధిత అంశాలపై గ్రామాల ప్రజలను ఆరా తీశారు. ప్రజల నుంచి అందిన సమా చారాన్ని సేకరించి, అవార్డు జాబితాకు సంబంధించిన అంశా లను పరిశీలించారు. ఏడు గ్రామాలపై ప్రత్యేక దృష్టిగౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి ఏడు గ్రామాల అవార్డు జాబితాపై అధికారులు విచారణ చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. జాబితాలోని వివరాల పరిశీలన, ప్రజల నుంచి సమాచారం సేకరణ ద్వారా సంబంధిత అంశాలపై స్పష్టత తీసుకువచ్చే దిశగా విచారణ కొనసాగింది. ఈ ప్రక్రియలో భీమదేవరపల్లి తహసీల్దార్ బి. రాజేష్‌తో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా బతుకమ్మ సంబరాలు



బోధన్ , (సింగిడి):బోధన్ పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థినిలు, మహిళా అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులు ధరించి వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతకమ్మ పండుగ కళాశాలలో పండుగ వాతావరణం నింపింది. ఈ సందర్భంగా ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, బతుకమ్మ పండగ ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలు, పర్వదినాల విశిష్టతను విద్యార్థులకు తెలిపేందుకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటరమణి, దుష్యం త్, డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ మచ్చర్ల గంగాధర్, హరికృష్ణ, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా TMJF అధ్యక్షుడిగా వంగూరి జయశంకర్

ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా నూతన కమిటీ .



నాగర్‌కర్నూల్, (సింగిడి):తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం (ఏవీజీఖీ) నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కమిటీ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. నాగర్‌కర్నూల్ పట్టణంలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా ఏవీజీఖీ రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ హాజరై, జిల్లా నూతన అధ్యక్షుడిగా వంగూరి జయశంకర్ ను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ జిల్లా, మండల స్థాయి రిపోర్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు:వంగూరి జయశంకర్ఉపాధ్యక్షులు సోటా రాము, ఎర్రవల్లి శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి బి. రామస్వామి కోశాధికారి: కావలి పరశురాములు ఆర్గనైజింగ్ సెక్రెటరీలు గిద్ద విజయ్ కుమార్, సి. సుందర్ప్రచార కార్యదర్శి యాదయ్య నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు వంగూరి జయశంకర్ మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షుడిగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ కు రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ కట్న కృతజ్ఞతలు. తెలిపారు.జిల్లాలోని ప్రతి రిపోర్టర్ కు అండగా నిలబడతానని. జాతి బాగ్నో కోసం, జాతి అభివృద్ధి కోసం మా కలాన్ని వినియోగిస్తాం. త్వరలోనే పూర్తి స్థాయి కమిటీని నియమిస్తాం అని తెలిపారు

నూతన బార్ల టెండర్లకు ఈ నెల 16న ప్రక్రియ

-అభ్యర్థులు ఉదయం 9:30 నిమిషాలకు హాజరు కావాలి..



చేవెళ్ల, (సింగిడి):చేవెళ్ల, మొయినాబాద్ మున్సిపాలిటీల పరిధిలో నూతన బార్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 16న టెండర్ల ప్రక్రియ నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం 9.30గంటలకు మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ గ్రామంలోని వీజేఐటీ కళాశాల సమీపంలో ఉన్న పీవీ కన్వెన్షన్ హాల్‌లో ఈ ప్రక్రియ జరగనుందని పేర్కొన్నారు..టెండర్ల ప్రక్రియకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఎంట్రీ పాస్ కలిగి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అభ్యర్థుల తరఫున ప్రతినిధులు హాజరయ్యే పక్షంలో అధికారిక అనుమతి పత్రం (ఆథరైజేషన్ లెటర్) సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. హాల్‌లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని వెల్లడించారు..సంబంధిత అభ్యర్థులందరూ నిబంధనలు పాటిస్తూ నిర్ణీత సమయానికి వేదిక వద్దకు చేరుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, ఫ్యూచర్ సిటీ, రంగారెడ్డి జిల్లా అధికారులు సూచించారు.

అర్హులైన పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలి

డీఎస్ఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసిన మద్దెల సునీల్ బాబు

ఎల్బీనగర్, (సింగిడి):ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డిఅన్నారం డివిజన్‌లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డీఎస్ఓ కే. శ్రీనివాస్‌ను గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సునీల్ బాబు కోరారు. ఈ మేరకు బేగంపేటలోని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో డీఎస్ఓ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులతో పాటు, కొత్తగా దరఖాస్తు చేసుకునే అర్హులైన పేద కుటుంబాలకు ఎలాంటి జాప్యం లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై డీఎస్ఓ సానుకూలంగా స్పందించినట్లు మద్దెల సునీల్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ చందర్ యాదవ్, సాయికుమార్ డింపు తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి ..కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మునుగోడు, (సింగిడి): మునుగోడు నియోజకవర్గం.నాంపల్లి మండలం, పెద్దాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆంజనేయస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, గ్రామ ప్రజలు బాగుండాలని, ఆ ఆంజనేయస్వామి కోరుకోవడం జరిగిందని, అన్నారు. ఈ కార్యక్రమంలో, పెద్దాపురం గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు,పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



singidinews@gmail.com



ఎంఎస్ సుబ్బులక్ష్మి బయోపిక్

మరో శంకరాభరణం అవుతుంది..

వైరల్‌గా సూపర్ స్టార్ రజనీకాంత్

తన అమృత గాత్రంతో ప్రపంచవ్యాప్తంగా శ్రోతలను దశాబ్దాల పాటు ఉర్రూతలూగించిన సంగీత సామ్రాజ్ఞి, గాయని భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి జీవిత చరిత్రను 'భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి' సినిమాగా నిర్మిస్తున్నారు విజనరీ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, రాక్ లైన్ వెంకటేష్, బన్నీ వాస్. ఈ ప్రెస్టీజియస్ మూవీలో ఎంఎస్ సుబ్బులక్ష్మిగా నేషనల్ క్రష్ రశ్మిక మందన్న నటిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సెప్టెంబర్‌లో లెజెండరీ యాక్టర్ కమల్ హాసన్ చేతుల మీదుగా "భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి" సినిమా ప్రారంభోత్సవం జరుపుకుంది. తాజాగా ఈ సినిమాకు మరో లెజెండ్, సూపర్ స్టార్ రజనీకాంత్ ఆశీస్సులు లభించాయి. "భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి" సినిమా తెరకెక్కడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ సినిమా మరో శంకరాభరణం అవుతుందని రజనీకాంత్ రీసెంట్‌గా జరిగిన జైలర్ 2 సినిమా ఈవెంట్‌లో చెప్పారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతాన్ని అందించడంపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమాను స్క్రీన్‌పై చూసేందుకు తాను వేచి చూస్తున్నట్లు రజనీకాంత్ తెలిపారు.

'వృషకర్మ' డేట్ ఫిక్స్

ఆనందంలో ఫ్యాన్స్



అక్కినేని ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న టైమ్ వచ్చేసింది. అక్కినేని నాగచైతన్య హీరోగా తెరకెక్కుతున్న సోషియో-ఫాంటసీ, మిస్టరీ అడ్వెంచర్ థ్రిల్లర్ 'వృషకర్మ' రిలీజ్ డేట్‌పై ఫైనల్‌గా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు మేకర్స్. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం దసరాకు విడుదల కాబోతున్నట్లు గతంలో టీమ్ అనౌన్స్ చేశారు.

ఈ సినిమాలో GFX ఎక్కువగా ఉండటం కారణంగా లేట్ అవుతుందని, ఎట్టిపరిస్థితుల్లోనూ దసరాకు మీ ముందుకు తీసుకొస్తామంటూ అనౌన్స్ చేసినప్పటికీ ఇప్పటి వరకు రిలీజ్ డేట్ ప్రకటించలేదు. ఈ క్రమంలోనే ఫ్యాన్స్ తీవ్ర నిరుత్సాహం వ్యక్తం చేస్తుండగా.. తాజాగా రిలీజ్‌పై అధికారిక ప్రకటన ఇచ్చేశారు. ఈ మేరకు 'సంకేతాలు స్పష్టంగా ఉన్నాయి.. సాహసయాత్ర సమీపిస్తోంది! వృషకర్మ అనే అద్భుత ప్రపంచం వెండితెరపై ఆవిష్కృతమవ్వడానికి ఇంకా 50 రోజులే మిగిలి ఉన్నాయి! ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు, ఇది ఈ సంవత్సరపు అత్యుత్తమ థియేట్రికల్ అనుభూతిని అందించబోతోంది' అని పవర్ ఫుల్ క్యాప్షన్‌తో 'వృషకర్మ' 4 డిసెంబర్ 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు ప్రకటించారు. కాగా.. ఈ మూవీలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా.. 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్ష్ శ్రీవాస్తవ్ ప్రధాన విలన్ పాత్రలో కనిపించనున్నాడు. 'కాంతార', 'విరూపాక్ష' ఫేమ్ బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నాడు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర చలనచిత్ర బ్యానర్‌పై బి. వి. ఎస్. ఎన్. ప్రసాద్ నిర్మిస్తున్నారు.



Meenakshi Chaudhary

డ్యూ డేట్'లో లాయర్‌గా సునీల్..

ఆకట్టుకుంటున్న పోస్టర్



లోమేష్ పుడి పెద్ది హీరోగా, జయశ్రీ హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'డ్యూ డేట్'. వరిష్ స్టూడియోస్ పతాకంపై పవన్ తరిగోపుల, ఏలూరు శ్రీను నిర్మాతలుగా ఆనంద్.కె. దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఇటీవల ఘనంగా పూజా కార్యక్రమాలతో స్టార్ట్ అయింది. ప్రస్తుతం ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో పలు కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇటీవల కమెడియన్ కృష్ణభగవాన్ 'డ్యూ డేట్' షూటింగ్‌లో జాయిన్ అయిన సంగతి తెలిసిందే. చాలా కాలం విరామం తరువాత కృష్ణ భగవాన్ ఈ చిత్రంలో ఓ మంచి పాత్రను పోషిస్తున్నాడు. ఇప్పుడు తాజాగా ఈ సినిమా షూటింగ్‌లో నటుడు సునీల్ జాయిన్ అయ్యాడు. ఈ చిత్రంలో సునీల్ ఓ లాయర్ పాత్రలో నటిస్తున్నాడు. ఆయన కెరీర్‌ల్ ఇదొక డిఫరెండ్ పాత్రగా ఎప్పటికీ నిలిచిపోతుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఈ చిత్రంలో నటుడు సునీల్ పవర్‌ఫుల్ లాయర్ శేఖర్ చంద్రగా కనిపించ బోతున్నాడు. ఆయన పాత్ర సినిమా పెద్ద ఎస్సెట్‌గా ఉంటుంది. ప్రజెంట్ బర్నింగ్ ఇష్యూ ఆధారంగా అల్లుకున్న ఈ కమర్షియల్ కోర్ట్ రూమ్ డ్రామా ఆద్యంతం ఎంతో ఆసక్తికరంగా ఉత్కంఠభరితంగా ఉంటుంది. ప్రతి మనిషి, ప్రతి నెలా గుర్తుపెట్టుకునే డ్యూ డేట్ చుట్టు పూర్తి వాణిజ్య అంశాలతో అల్లుకున్న కథ ఇది. ఈ సినిమా ప్రేక్షకులకు ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించడంతో పాటు అందర్ని ఆలోచింపజేస్తుంది. హృదయాలకు హత్తుకుంటుంది' అని చెప్పుకొచ్చారు.

భారీ ప్రాజెక్ట్ షురూ..

సూరికి జోడీగా రజిషా విజయన్ ఫిక్స్

'మండాడి' సినిమాతో అద్భుతమైన విజయం సాధించి మంచి ఫామ్‌లో ఉన్న నటుడు సూరి, తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రముఖ టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌తో కలసి చేస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 'సూరి-7' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల అధికారిక ప్రకటన రాగా.. తాజాగా, ఈ చిత్ర ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు తమిళ స్టార్ హీరో శివకార్తికేయన్ ప్రత్యేక అతిథిగా విచ్చేసి, క్లాప్ కొట్టి చిత్ర యూనిట్‌కు ఆశీస్సులు అందించారు. ఈ సినిమాలో సూరి సరసన రజిషా విజయన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, చైల్డ్ ఆర్టిస్ట్ బేబీ జారా కీలక పాత్రలో కనిపించనుంది.



400 కుటుంబాలను దత్తత తీసుకున్నా

రష్మిక మందన్న

సేవా కార్యక్రమాలతో తన గొప్ప మనసు చాటుకుంది నేషనల్ క్రష్ రష్మిక. తన కొత్త సినిమా రణబాలిలో జయమ్మ పాత్ర స్ఫూర్తిగా రశ్మిక అన్నపూర్ణ అనే సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా 8 వివిధ ప్రాంతాలకు చెందిన 400 కుటుంబాలకు 3 నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించారు. ఏడాది పాటు ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తానని ఆమె వెల్లడించారు. రశ్మిక చేపట్టిన అన్నపూర్ణ ప్రాజెక్ట్ పట్ల విజయ్ దేవరకొండ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రశ్మికను చూస్తుంటే గర్వంగా ఉందంటూ స్పందించారు. దీనిపై హీరోయిన్ రశ్మిక స్పందిస్తూ.. 'జయమ్మ పాత్రకు మీకు ఏవైనా పోలికలు ఉన్నాయా అని మీరు నన్ను అడుగుతుంటారు. నేను అవుననే సమాధానం ఇస్తాను. మీరు నాపై చూపించే ప్రేమకు కృతజ్ఞతగా ఇలాంటి మంచి పనులు చేస్తుంటాను కానీ ఎవరికీ చెప్పలేదు. నాకు, నా టీమ్‌కు తెలిస్తే చాలు అనుకున్నాను. కానీ మిమ్మల్ని కూడా నా సేవా కార్యక్రమం ఇన్స్‌పైర్ చేస్తుందనే కారణంతో ఇప్పుడు చెబుతున్నాను. నేను ఈరోజు 400 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఒకేసారి 400 కుటుంబాలకు ప్రతి 3 నెలల చొప్పున సహాయం చేస్తూ, ఏడాది పొడవునా దీనిని కొనసాగించాలనుకుంటున్నాను. ఆ నిత్యావసర సరుకుల డబ్బును పొదుపు చేసుకుని, రాబోయో రోజులకు దాచుకుంటారని ఆశిస్తున్నాను' అని చెప్పుకొచ్చింది. దీంతో రష్మికపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు

Cinma Singidi

శుక్రవారం
16-10-2026

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737